# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 236, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 09 - నవంబర్ - 2024


### ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై
## సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు




న్యూఢిల్లీ : ప్రభుత్వ నియామకాలు పారదర్శకంగా, ఏకపక్షంగా జరగాలంటే నియామక ప్రక్రియ మధ్యలో ఎంపిక నిబంధనలను మార్చకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియామక ప్రక్రియ వివిధ దశలలో బెంచ్ మార్క్ లను సెట్ చేయడానికి నిబంధనలు అనుమతిస్తే, ఆ దశ రాకముందే అవి తప్పనిసరిగా అమలులో ఉండాలని తెలిపింది.

### తిరుమల శ్రీవారి భక్తులకు
## నవంబర్ 13న ప్రత్యేక పర్వదినం..!




ఏడాదిలో ఒక్కసారి మాత్రమే..!

:శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం కీలక అప్డేట్ ఇచ్చింది. నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని నిర్వహించనుంది. ఈ మేరకు టీటీడీ ప్రకటన విడుదల చేసింది.వేంకటతురైవార్,

### రామప్ప దేవాలయానికి ముప్పు..
## లెక్క తప్పితే తప్పదు తీవ్ర నష్టం!




హైదరాబాద్ : ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం.. ప్రమాదపుటంచులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఆలయానికి సమీపంలోనే.. ఓపెన్ కాస్ట్ మైనింగ్ కోసం శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో ప్రసిద్ధ ఆలయానికి ముప్పు తప్పదని నిపుణులు చెబుతున్నారు.

## విశాఖలో పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీకి శంకుస్థాపన..




విశాఖపట్నం : ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు.. ఆంధ్రప్రదేశ్‌లో తన పేరు మీద బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. విశాఖపట్నం రూరల్ మండలం చినగదిలి మండలంలో పెదగదిలి కూదలి సమీపంలో..గురువారం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి సింధు తల్లిదండ్రులతో కలిసి భూమిపూజ చేశారు. ఆ స్థలంలో భూమిపూజ చేసిన సింధు.. పనులు త్వరగా చేపట్టి ఏడాదిలోగా నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. బ్యాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న చిన్నారులు, యువతను ఉన్నత స్థాయి పోటీల్లో ప్రతిభ చూపేలా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు పీవీ సింధు. అకాడమీ సామర్థ్యం, శిక్షణ తదితర వివరాలను త్వరలో వెల్లడిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో యువతకు బ్యాడ్మింటన్‌లో



# పుట్టిన ప్రతి బిడ్డకు
# ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి..

- ఆర్టీజీ సమీక్షలో సీఎం
- రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలి
- ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టీబీల డాటా లభ్యమవుతుంది
- ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలి
- ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని.. ఆ దిశగా పని చేయాలి



అమరావతి: రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ)పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీజీ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు ఆర్టీజీఎస్ ద్వారా చేపడుతున్న మిగతా..2లో

## సోషల్ సైకోల బాధితుల్లో నేను ఒకరిని
### వైఎస్ షర్మిల




విజయవాడ : మానవ సంబంధాలు, రక్త సంబంధాలు మరిచి మృగాలుగా మారారని.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజానికి మంచి చేసేది సోషల్ మీడియా.. అలాంటి వ్యవస్థను కొంతమంది సైకోలు.. సైకో పార్టీలతో కలిసి ఉచ్చం నీచం లేకుండా భ్రష్టు పట్టించారని.. ఆమె అన్నారు. మహిళలు అనే జ్ఞానం లేకుండా, ఇంట్లో తల్లి, అక్కా, చెల్లి కూడా సాటి మహిళా అనే ఇంగితం లేకుండా.. రాష్ట్రంలో ప్రశ్నించే మహిళలపై అసభ్యకరంగా పోస్టులతో.. వికృత చేష్టలతో రాక్షస ఆనందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు.నేను కూడా సోషల్ మీడియా సైకో బాధితుల్లో ఒకరిని. నాతో సహా నా తల్లి విజయమ్మ, సునీతలపై

మిగతా..2లో

### బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తాం...
# ఎవరు అడ్డొస్తారో రండి

- రేవంత్ రెడ్డి సవాల్
- ప్రజలు గెలిపించారు.. వారికి మంచి చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్న సీఎం
- ఎవరో గెలిపిస్తే కుర్చీలో కూర్చోలేదు... ప్రజలు గెలిపిస్తే అధికారంలోకి వచ్చామని వ్యాఖ్య
- బిడ్డ జైలుకు వెళితే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని వ్యాఖ్య
- మూసీ ప్రజల ఇబ్బందులు పట్టవా? అని నిలదీత
- బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చింది



వివరాలు 2లో..

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవం చేస్తుంటే బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవ యాత్ర అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... బుల్డోజర్‌కు అడ్డుపడతామని కొంతమంది చెబుతున్నారని... అలా వచ్చేవారు ఎవరో ముందుకు రావాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుల్డోజర్ ఎక్కిస్తామని.. ఆయనతోనే తొక్కిస్తామని... ఎవరు వస్తారో రావాలన్నారు. ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామన్నారు. తమను ప్రజలే గెలిపించారని... కాబట్టి ఈ ప్రజల కోసం చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఎవరో ఇస్తే మేం కుర్చీలో కూర్చోలేదు... ప్రజలు గెలిపిస్తే ఈ పదవిలోకి వచ్చామన్నారు.

బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చింది

### సప్త సముద్రాల అవతల
# ఉన్నా పట్టుకుంటాం

సోషల్ మీడియాలో పోస్టులు

'ఐదేళ్ల విధ్వంస పాలన'

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏంటో జగన్‌కు తెలుసా.?

హోంమంత్రి అనిత స్ట్రాంగ్ వార్నింగ్



అమరావతి : రాష్ట్ర ప్రభుత్వంపై అసభ్యకరంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి రాష్ట్ర హోంమంత్రి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. సచివాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత వైసీపీ నేతలపై మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైసీపీ కార్యకర్తలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకుంటామని అన్నారు. 'రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయాలంటే.. చేయండి. మేం ఎదుర్కొంటాం. బాధ్యతగా సమాధానం ఇస్తాం. అంతే కానీ అసభ్యంగా పోస్టులు పెట్టే వారిని, క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి.? మేమేదో వారిని అక్రమంగా అరెస్ట్ చేస్తున్నామంటూ మాట్లాడుతున్నారు. ఇలాంటి పిచ్చి పనులు చేసే వారికి బెయిల్ ఇప్పించేందుకు జగన్ వార్ రూం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏంటో జగన్‌కు తెలుసా.?' అంటూ ప్రశ్నించారు.గత ఐదేళ్ల విధ్వంస పాలనలో జగన్ రాష్ట్రాన్ని మిగతా..2లో

# పవన్ కళ్యాణ్ తో భేటీ
## మూతపడేలా నోర్లు మూయించిన హోంమంత్రి అనిత..



నేను కూడా ఫేక్ పోస్ట్ బాధితురాలినే

రెండు రోజులుగా హోంమంత్రి అనిత వైరల్ గా మారింది

రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు,నేరాల పట్ల పోలీస్ శాఖ కు సీరియస్ గా వార్నింగ్

అమరావతి : తాను కూడా ఫేక్ పోస్ట్ బాధితురాలినేనని అన్నారు. అలాగే, జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం శ్రమించే ప్రజా ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఈ మేరకు అనిత సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్ తో భేటీ సందర్భంగా దిగిన పిక్స్ ను పోస్ట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న వారి నోర్లు మూతపడేలా చేసారు. రెండు రోజులుగా హోంమంత్రి అనిత వైరల్ గా మారింది..దీనికి కారణం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలే.ఇటీవల పిఠాపురం లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు,నేరాల పట్ల పోలీస్ శాఖ కు సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. శాంతిభద్రతలు అదుపులో లేకుంటే, అవసరమైతే హోంమంత్రి పదవిని కూడా తాను తీసుకోవడానికి వెనుకాడనని, వైసీపీ పాలనలో ఉన్నట్టుగా ప్రస్తుతం అధికారులు ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు. మిగతా..2లో



## స్వయంగా మూసీ నది నీటిని బాటిల్‌లో పట్టిన రేవంత్ రెడ్డి...

సంగెం నుంచి మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభించిన సీఎం

సంగెం వద్ద ప్రసిద్ధ శివలింగానికి సీఎం ప్రత్యేక పూజలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ యాత్రను ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామం నుంచి ఆయన ఈ యాత్రను ప్రారంభించారు. యాత్రను ప్రారంభించడానికి ముందు మూసీ నదిలోని నీటిని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆయన స్వయంగా ఓ బాటిల్‌తో మూసీ నీటిని ఒడిసి పట్టుకున్నారు. రేవంత్ రెడ్డి మూసీ పునరుద్ధరణ యాత్రకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, రైతులు హాజరయ్యారు. సంగెం నుంచి భీమలింగం వరకు రేవంత్ రెడ్డి పాదయాత్ర కొనసాగుతుంది. సంగెం వద్ద ప్రసిద్ధ శివలింగానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 2.5 కిలోమీటర్ల మేర ఈ యాత్ర ఉంటుంది.

### యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా
# మార్చాలని సీఎం ఆదేశాలు

- యాదగిరిగుట్టకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలన్న సీఎం
- గోసంరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచన





హైదరాబాద్: యాదాద్రిపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యాదాద్రి పేరును తిరిగి యాదగిరిగుట్టగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కూడా అధికారులకు తెలిపారు. టెంపుల్ బోర్డు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. టీటీడీ తరహాలో ఈ బోర్డు ఉండేలా చూడాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీని తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. గోసంరక్షణకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కొండపై భక్తులు ఇబ్బందులు లేకుండా నిద్రపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం మిగతా..2లో

## ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై
# సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

2008లో కే మంజుశ్రీ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ఎంపిక ప్రక్రియ ముగిసిన తర్వాత ఎంపిక ప్రమాణాలను మార్చడం కుదరదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. 2013లో తేజ్ ప్రకాశ్ పాఠక్ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ కేసులో రాజస్థాన్ న్యాయవ్యవస్థలో 13 మంది అనువాదకుల నియామకానికి సంబంధించి ఇచ్చిన తీర్పులో ఈ ప్రస్తావన వచ్చింది.జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్ నరసింహ, పంకజ్ మిథాల్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం 'నియామక ప్రక్రియ ప్రకటనల జారీతో ప్రారంభమై ఖాళీల భర్తీతో ముగుస్తుంది. ప్రస్తుతం ఉన్న నిబంధనలు అనుమతిస్తే తప్ప అర్హత నిబంధనలను మధ్యలోనే మార్చడానికి వీల్లేదు. నిబంధనలు అటువంటి మార్పును అనుమతించినప్పటికీ, అది ఏకపక్షంగా ఉండకూడదు. అలాగే, ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 16 (ప్రభుత్వ ఉద్యోగాలలో వివక్ష లేకుండా) కింద నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి" అని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంగా వివరించింది.నియామక ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు పారదర్శకంగా, వివక్ష లేకుండా, ఏకపక్షంగా ఉండాలని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఎంపిక జాబితాలో అభ్యర్థికి స్థానం కల్పించినంత మాత్రాన ఉద్యోగ హక్కు ఉండదని పేర్కొంది. కానీ, ఒకవేళ ఖాళీలు ఉంటే, ఎంపిక జోన్ పరిధిలో అభ్యర్థులకు నియామకాన్ని ప్రభుత్వం నిరాకరించజాలదని ధర్మాసనం పేర్కొంది. భర్తీ చేసే పోస్టుకు తగిన ప్రమాణాలను రూపొందించే బాధ్యత సబంధిత యాజమాన్యానికే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది."ఆర్టికల్ 14, 16లకు లోబడి ఉద్యోగానికి తగిన ప్రమాణాలను యజమాని రూపొందించాలి. అపాయింట్ మెంట్ అథారిటీ విధివిధానాలను రూపొందించి వివిధ దశల రిక్రూట్ మెంట్ కు బెంచ్ మార్క్ లను సెట్ చేయవచ్చు. నియామక ప్రక్రియకు ముందు లేదా ఆ దశకు చేరుకోకముందే ఇలాంటి నిబంధనలను నిర్ణయించాలి, తద్వారా బెంచ్ మార్క్ లను నిర్ణయించవచ్చు" అని ధర్మాసనం తెలిపింది. ఇలాంటి సూత్రం నిరంకుశత్వాన్ని నిరోధిస్తుందని, ప్రభుత్వ ఉద్యోగాల్లో పారదర్శకతను పెంపొందిస్తుందని కోర్టు అభిప్రాయపడింది.

# తిరుమల శ్రీవారి భక్తులకు నవంబర్ 13న ప్రత్యేక పర్వదినం..!

మొదటి పేజి తరువాయి

స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు.చారిత్రక వివరాల్లోకి వెళ్తే. కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా అంటారు. వివిధ గ్రంథాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టీటీడీ ఘనంగా నిర్వహిస్తుంది.పురాణాల ప్రకారం శ్రీ వైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది.కైశికద్వాదశి పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకున్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం మీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుఝామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.మరోవైపు తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 9న శనివారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. నవంబరు 8న శుక్రవారం రాత్రి 8 నుంచి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు.పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు.మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.నవంబరు 8న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది నవంబరు 9న పుష్పయాగం రోజున కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జితసేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

## రామప్ప దేవాలయానికి ముప్పు..
# లెక్క తప్పితే తప్పదు తీవ్ర నష్టం!

మొదటి పేజి తరువాయి

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలో కాకతీయులు నిర్మించిన రామప్ప రామలింగేశ్వర ఆలయం ఉంది. ఇది ఒక అద్భుత కట్టడంగా ప్రపంచ ప్రఖ్యాతి పొంది యునెస్కో గుర్తింపు కూడా తెచ్చుకుంది.ఎంతో ఖ్యాతి పొందిన ఈ రామప్ప దేవాలయానికి ముప్పు పొంచి ఉందనే వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ఆలయానికి 5 కిలోమీటర్ల పరిధిలోనే బొగ్గు వెలికి తీసేందుకు సింగరేణి ఆధ్వర్యంలో ఓపెన్ కాస్టు మైనింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీంతో ఆలయ ఉనికి పై అనేక సందేహాలు నెలకొన్నాయి. 2012లో వెంకటాపూర్ ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ మైనింగ్ కోసం సింగరేణి.. వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, వెంకటాపూర్, లక్ష్మీదేవిపేట, అడవి రంగాపురం, జవహర్ నగర్ చుట్టూ ఉన్న గ్రామాలతో కలిపి 1,088 ఎకరాల విస్తీర్ణంలో 300 మీటర్ల లోతులో బొగ్గు తవ్వకాలు జరిపేలా ప్రతిపాదన చేసింది.మళ్లీ గతకొద్దికాలంగా సింగరేణి ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలో బొగ్గు శాంపిల్స్ సేకరిస్తున్నారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సర్వేలో బొగ్గును వెలికి తీయడంతో రామప్ప ఆలయానికి ఎలాంటి హాని ఉండదని ధ్రువీకరించినట్టు వార్తలు వచ్చాయి. దీన్నీ ఆసరాగా తీసుకొని సింగరేణి బొగ్గు వెలికితీతకు సన్నాహాలు చేస్తున్నట్టు ఊహగానాలు వినిపిస్తున్నాయి. దీంతో మళ్లీ రామప్ప భద్రతపై జిల్లా ప్రజలు, మేధావులు ఆందోళన చెందుతున్నారు.కాకతీయులు శాండ్ బాక్స్ టెక్నాలజీతో నిర్మించిన రామప్ప ఆలయం 800 ఏళ్లుగా.. భారీ వర్షాలు, వరదలు, తట్టుకొని చెక్కుచెదరకుండా నిలబడింది. అయితే.. మైనింగ్ అనుమతులు పొందిన తర్వాత పేలుడు పదార్థాలు ఉపయోగించడంలో ఏమాత్రం లెక్క తప్పినా.. రామప్ప ఆలయానికి ముప్పు జరుగుతుందని, భౌగోళికంగా రామప్ప చెరువు, రామప్ప దేవాలయం కింది భాగంలో మైనింగ్ జరిగే ప్రదేశం ఉండడంతో పేలుళ్ల దాటికి భూమి పొరల్లో మార్పులు జరిగే అవకాశం ఉంది. అదే జరిగితే రామప్ప చెరువు, ఆలయానికి తీవ్ర నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, రామప్ప చుట్టుపక్కల పర్యావరణంపై దీని ప్రభావం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## విశాఖలో పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీకి శంకుస్థాపన..

మొదటి పేజి తరువాయి




ఆంధ్రప్రదేశ్‌లో యువతకు బ్యాడ్మింటన్‌లో అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పీవీ సింధుకు మూడెకరాల స్థలం కేటాయించింది. అయితే పీవీ సింధుకు కేటాయించిన స్థలాన్ని జూనియర్ కాలేజీకి కేటాయించాలంటూ కొద్దిరోజుల క్రితం స్థానికులు ఆందోళనకు దిగారు. ఇదే సందర్భంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో టీడీపీ నేత ఒమ్మి సన్యాసిరావు స్థానికులతో కలిసి అక్కడ నిరసన వ్యక్తం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ స్కూల్‌కి ఆనుకుని ఉన్న స్థలాన్ని జూనియర్ కాలేజీ నిర్మాణం కోసం కాకుండా బ్యాడ్మింటన్ అకాడమీకి కేటాయించడాన్ని తాము అంగీకరింబోమని స్థానికులు అంటున్నారు. దీనిపై పోరాటం చేస్తామన్నారు.. ఇటీవల నిరన చేశారు. ఈ క్రమలో వీసీ సింధు ఇవాళ అకాడమీ నిర్మాణానికి భూమి పూజ చేశారు.పీవీ సింధుకు 2021 జూన్‌లో అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశాఖపట్నం రూరల్ మండలం చినగదిలి మండలంలో రెండెకరాల భూమిని కేటాయించింది. ఈ భూమిని బ్యాడ్మింటన్ అకాడమీ, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు ఇచ్చారు. చిగదిలిలో ఉన్న మూడు ఎకరాల స్థలం పశు సంవర్ధక శాఖకు చెందినది కాగా.. రెండు ఎకరాలను క్రీడలు, యువజన వ్యవహారాల శాఖకు.. ఒక ఎకరాన్ని వైద్య ఆరోగ్యశాఖకు బదలాయించింది అప్పటి ప్రభుత్వం. అప్పుడే రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు ఇవ్వగా.. అనంతరం క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ ఆ రెండు ఎకరాల భూమిని పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీ కోసం కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.పీవీ సింధుకు కేటాయించిన ఈ స్థలానికి సంబంధించి నిబంధనల ప్రకారం.. అకాడమీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, మూడేళ్లకు ఐటీ రిటర్న్ సమర్పించారు. ఆ తర్వాతే పీవీ సింధు బ్యాడ్మింటన్ అకాడమీకి బదలాయించారు. ఈ భూమిని కేవలం బ్యాడ్మింటన్ అకాడమీ అవసరాల కోసమే వినియోగించాలని.. కమర్షియల్ అవసరాల కోసం వినియోగించకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పుడు అకాడమీ కోసం భూమి పూజ చేశారు.. మరి స్థానికులు ఈ అంశంపై ఎలా స్పందిస్తారన్నది చూడాలి.

# పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి..

మొదటి పేజి తరువాయి



డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టీబీల డాటా లభ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలని అన్నారు. అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి అనుసంధానం చేసి, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను డాటా ద్వారా విశ్లేషించాలన్నారు. ఆర్టీజీఎస్ అనేది ప్రభుత్వానికి ఒక సదుపాయ సాధనంగా, అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. పౌరులు ఇప్పటికి కూడా తమకు కావాల్సిన ప్రాథమికమైన ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, నివాసం, ఆదాయం, విద్యార్హత లాంటి ధృవీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఈ విధానం మారాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని.. ఆ దిశగా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల మంది పౌరులకు సంబంధించి డాటా లేదని అధికారులు వివరించారు. ఈ డాటాను సత్వరం సేకరించి అనుసంధానించే చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలను జీపీఎస్ ద్వారా అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబుకు మంత్రి నారా లోకేష్ వివరించారు. అలాగే 90 రోజుల్లో విద్యార్థులు క్యూఆర్ కోడ్ ద్వారా తమ విద్యార్హత ధృవీకరణ పత్రాలు పొందేలా కూడా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని వివరించారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమ నిబంధనలున్నప్పటికీ అధికారుల్లో చాలా మందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థులను, ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపైన ప్రజలు, అధికారులు అందరికీ అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. డాటా మొత్తం అనుసంధానించడం ద్వారా పాలనలోనూ, పథకాల అమలులోనూ పారదర్శకత పెరుగుతుందని, తద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందని సీఎం అన్నారు. ఈ దిశగా డాటా ఇంటిగ్రేషన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పని సరి చేసేలా చూడాలని, దానికి అనుగుణంగా ఉన్న సదుపాయాలపై కసరత్తు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు.

# బుల్డోజర్‌కు అడ్డొస్తామంటే తొక్కిస్తాం... ఎవరు అడ్డొస్తారో రండి



బిడ్డ మూడు నెలలు జైల్లో ఉంటే కేసీఆర్‌కు దుఃఖం వచ్చింది

నీ బిడ్డ మూడు నెలలు జైలుకు పోతేనే కేసీఆర్‌కు దుఃఖం వచ్చిందని... మరి నల్గొండలో ఏళ్ళుగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎంత దుఃఖం రావాలన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు బిల్లా-రంగాల వైపు ఉంటారా? ప్రజల కోసం పని చేస్తున్న తమవైపు ఉంటారా? చర్చ చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలను దోచుకోవడమే తెలుసునని ఆరోపించారు.

వాడపల్లి నుంచి పాదయాత్రకు సిద్ధంగా ఉండండి

2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు లక్షలాదిమందితో పాదయాత్ర చేస్తానని ప్రతిపక్షాలు కలిసి రావాలని సవాల్ చేశారు. వాడపల్లి నుంచి పాదయాత్ర చేయాలన్న హరీశ్ రావు సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని సీఎం అన్నారు. అందుకే జనవరి మొదటివారంలో తాను చేసే యాత్రకు బిల్లా, రంగాలు రావాలన్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటే ప్రజలు వారి నడుంకు రాయి కట్టి నీటిలో ముంచుతారని మండిపడ్డారు. జనవరి మొదటి వారంలో యాత్రకు సిద్ధంగా ఉండాలని హరీశ్ రావు సహా విపక్షాలకు సూచించారు. నేటి యాత్ర ట్రైలర్ మాత్రమేనని... అసలు సినిమా జనవరిలో ఉందన్నారు. నదులను అనుసంధానం చేసే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకుంటాం

మొదటి పేజి తరువాయి



గత ఐదేళ్ల విధ్వంస పాలనలో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాజకీయ ముసుగులో వైసీపీ నేతలు అనేక దారుణాలు చేశారు. రాష్ట్రం పరువు తీసే విధంగా పాలన సాగించారు. ఈ 5 నెలల కాలంలో ఏవేవో జరిగిపోయాయంటూ జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. శాంతి భద్రతలు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉంది. ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు జగన్ ఏం చేశారు.?. వైసీపీ హయాంలో ఎన్ని నేరాలు జరిగాయో లెక్కలు తీయండి. రాష్ట్రంలో ఎన్ని నేరాలు జరిగినా ఐదేళ్లపాటు జగన్ మాట్లాడలేదు. మహిళలు అత్యాచారాలు, హత్యలు జరిగినా ఆయన పట్టించుకోలేదు. అలాంటి వ్యక్తి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారు. వైసీపీ పాలనలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి. వైసీపీ హయాంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారనే అనేక మందిపై కేసులు పెట్టారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు. డీజీపీ ఆఫీస్ పక్కనున్న టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. జగన్ హయాంలో పరదాలు కట్టుకొని సమావేశాలు పెట్టుకున్నారు. పెన్నులు, నల్లబట్టలు వేసుకున్నా సభలకు రానీయలేదు.' అంటూ మండిపడ్డారు.క్రిమినల్‌కు కులం, మతం, ప్రాంతం, పార్టీ ముసుగు ఎందుకని మంత్రి అనిత నిలదీశారు. ఏం జరిగినా మా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అత్యాచారాలు జరుగుతున్నాయని లేనిపోని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. చీకటి రోజులు అంటే జగన్ తెలుసుకోవాలి. వైసీపీ కార్యకర్త వర్రా రవీంద్రరెడ్డి.. విజయమ్మ, షర్మిల, నాపై దారుణమైన పోస్టులు పెట్టాడు. సొంత తల్లి, చెల్లిని వైసీపీ కార్యకర్తలే తిడుతుంటే జగన్‌కు పౌరుషం రాలేదా.? ఆ మాటలతో మీ రక్తం మరగలేదేమో.. మా రక్తం మరుగుతోంది. వైసీపీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు. గౌతు శిరీష, చింతకాయల విజయ్, రంగనాయకమ్మను ఇబ్బందులకు గురి చేశారు. కొన్ని పోస్టుల గురించి మాట్లాడాలంటేనే సిగ్గుగా ఉంది. అలాంటి పోస్టులు పెట్టిన వారిని వదిలేయాలంటారా.?. అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం.' అంటూ హెచ్చరించారు.

## మరోసారి కన్నీరు పెట్టుకున్న చంద్రబాబు..

మొదటి పేజి తరువాయి




గత ప్రభుత్వం విద్యుత్తు ఒప్పందాలను కూడా రద్దు చేసిందన్నారు. వాళ్లు చేసిన తప్పులకు ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన పాపాలకు ఇప్పుడు అనుభవించాల్సి వస్తుందని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు ఛార్జీలను పెంచబోమన్న హామీకి తాను కట్టుబడి ఉన్నానని చంద్రబాబు మరోసారి స్పష్టం చేశారు.ఆడవారిపై చేస్తున్న ట్రోలింగ్ పై చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇలాంటి అసభ్యకరమైన పోస్టులపై చర్యలు తీసుకోవాలనే అవసరం ఉందని, దేశంలో అందుబాటులో ఉన్న చట్టాలను ఉపయోగించి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ట్రోలింగ్ ద్వారా మదమెక్కిన వ్యక్తులు సమాజంలో కలత రేకెత్తిస్తున్నారని, వారికి సరైన క్రమశిక్షణ అవసరమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.అధికారం పోయిన వెంటనే, ఈ సైకోలు సోషల్ మీడియాలో, ఇంట్లో ఆడవాళ్ళ పై ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ, పోస్టులు పెడుతూ, కుంగతీసే ప్రయత్నం చేస్తున్నారని, దేనికైనా హద్దులు ఉంటాయన్నారు. హద్దులు దాటితే మాత్రం శిక్ష తప్పదుదేశంలో, ప్రపంచంలో ఉండే చట్టాలన్నీ అధ్యయనం చేస్తున్నామని, ఆడ బిడ్డలపై సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి పోస్టింగులు పెడితే, తాట తీసేలా చట్టాలు రూపొందిస్తామంటూ వైసీపీ నేతలకు , వైసీపీ సోషల్ మీడియా వారికి హెచ్చరించారు.వైసీపీ పార్టీకి సంబదించిన కొంతమంది అధికారం ఉన్నప్పుడే కాదు..ఇప్పుడు అధికారం లేని సమయంలో కూడా అధికార పార్టీకి చెందిన నేతలపై సోషల్ మీడియా లో ట్రోల్స్ చేస్తూ వస్తున్నారు. రోజు రోజుకు వీరి ఆగడాలు ఎక్కువైపోతుండడం..వీరికి కొంతమంది పోలీసులు కూడా సపోర్ట్ చేస్తుండడం తో వారికీ అడ్డు అదుపులేకుండా పోతుంది. దీంతో రీసెంట్ గా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా లో ట్రోల్స్ , నీచమైన పోస్టులు చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ..పోలీసులకు సైతం హెచ్చరికలు జారీ చేసాడు. దీంతో నిన్నటి నుండి వరుసపెట్టి వైసీపీ సోషల్ మీడియా వారిని అదుపులోకి తీసుకుంటూ వస్తున్నారు.

## సోషల్ సైకోల బాధితుల్లో నేను ఒకరిని వైఎస్ షర్మిల

మొదటి పేజి తరువాయి




విచ్చలవిడిగా పోస్టులు పెట్టారు. అసభ్యకర పోస్టులతో పరువు, ప్రతిష్ట దెబ్బతీసే పోస్టులు పెట్టారు. అలాంటి పైశాచిక ఆనందం పొందే సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలి. నేను వైఎస్ రాజశేఖర్ రెడ్డికే పుట్టలేదని అవమానించారు. నా ఇంటి పేరు కూడా మార్చి శునకానందం పొందారు. నాపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రరెడ్డిపై కేసు పెట్టాను. సైకోలా పోస్టులు పెట్టిన అతని అరెస్టును స్వాగతిస్తున్నా. దారుణమైన పోస్టులు పెట్టే వారు ఏ పార్టీలో ఉన్నా అంతు చూడాలి.' అంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకోసారి సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడాలంటే.. భయపడేలా అనునిత్యం చర్యలు కొనసాగాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా, వైఎస్‌ఆర్‌సీపీ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీంద్రా రెడ్డి అరెస్ట్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వైఎస్ షర్మిల 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్‌సీపీ సోషల్ మీడియా బృందంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రవీంద్రా రెడ్డి తీరును మండిపడ్డారు. అతడిని సైకో అంటూ దూషిస్తూ.. అతడికి తగిన శాస్తి జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో వర్రా రవీందర్ రెడ్డిపై తనను, తన కుటుంబంపై చేసిన పోస్టులను షర్మిల గుర్తు చేసుకున్నారు.

# పవన్ కళ్యాణ్ తో భేటీ

మొదటి పేజి తరువాయి

అయితే, తాను హోంమంత్రి అయితే పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుందని పవన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు నిజాయతీగా ఉండాలన్న విషయాన్ని గట్టిగా చెప్పిన ఆయన, పోలీసు అధికారులు తమ తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అయితే పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వైసీపీ తమకు అనుకూలంగా మార్చుకొని హోంమంత్రి అనిత పై ఘాటైన వ్యాఖ్యలు చేసారు. అలాగే మందకృష్ణ మాదిగ సైతం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. ఏదైనా సమస్య ఉంటే సీఎం దృష్టికి తీసుకురావాలి గానీ, బహిరంగవేదికలో ఎలా మాట్లాడతారంటూ ప్రశ్నించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రిపై పవన్ ఇలా కామెంట్స్ చేయడం దురదృష్టకరమన్నారు. హోం మంత్రిని విమర్శించడం అంటే, సీఎం ను విమర్శించినట్లేనని, సామాజిక న్యాయమన్న పవన్ కళ్యాణ్ మాదిగలకు ఏవిధంగా న్యాయం చేశారో చెప్పాలంటూ ప్రశ్నించారు. ఇలా అనేకమంది అనేక రకాలుగా మాట్లాడుతుండడంతో అనిత గురువారం పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యి..తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు నోర్లు మూతపడేలా చేసారు.సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటోన్న చర్యలపై ఇరువురూ చర్చించారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోంశాఖ తీసుకుంటోన్న చర్యల గురించి పవన్‌కు అనిత వివరించారు. తన కూతురు కన్నీళ్లు చూసే తాను ఇటీవల కొన్ని వ్యాఖ్యలు చేశానని పవన్ తెలిపారు. చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని.. ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం శిక్షించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు అనిత చెప్పారు.

## యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా
# మార్చాలని సీఎం ఆదేశాలు

మొదటి పేజి తరువాయి



విమాన గోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి భూసేకరణ చేయాలన్నారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. మూసీ పునరుద్ధరణ పాదయాత్ర కోసం ముఖ్యమంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లాకు వచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం... లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైటీడీఏ అధికారులతో సమావేశమయ్యారు. ఆలయ అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. యాదాద్రి అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న పనులపై సీఎం... అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి - శ్రీనివాస్, (శుభోదయం న్యూస్): ఈరోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పెండింగ్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ( ఏఐఎస్ఎఫ్ ) జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్లు గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయలేదని దీంతో వివిధ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ కోసం వెళితే పలు ప్రైవేటు యాజమాన్యాలు ఫీజు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వబోమని చెప్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.

## ఇన్చార్జి ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్) :-ఎల్లారెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రకాష్ గారిని శుక్రవారం ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఎంపీడీవో గారిని రేపటి నుంచి జరిగే కులగనలలో భాగంగా ఎల్లారెడ్డి మండల గ్రామ కమిటీ అధ్యక్షులను వాళ్ళని ఇన్వాల్వ్ చేయాలని కోరుతూ ఎంపీడీవో గారికి చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ అధ్యక్షులు సంతోష్ గారు అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా ఆశ మొల్ల,అలాగే ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాగం గారు యూత్ జనరల్ సెక్రెటరీ మహిపాల్ గారు, అలాగే సుధాకర్ ,మహేందర్,రాజు,అలాగే సాయిబాబా గౌడ్ , వెంకట్ పట్టణ యూత్ అధ్యక్షులు సిద్దు , దుంపల శంకర్ గారు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలలో ఎండిఎంను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ శ్రీకాంత్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి పట్టణంలోని గూడెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు . అనంతరం పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, సక్రమంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు హరీష్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి కౌన్సిలర్ నీలకంఠం తదితరులు ఉన్నారు.

## నేటి నుండి భూంపల్లి గ్రామంలో రేణుకఎల్లమ్మ పండుగ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్):- సదాశివ నగర్ మండలం భూంపల్లి గ్రామంలో ప్రారంభానికి సిద్ధమైన ఎల్లమ్మ గుడి నిర్మాణం పూర్తి కావడంతో నవంబర్ 9 శనివారం రోజున ఉదయం 10 గంటలకు విగ్రహం ఊరేగింపు ప్రాణ ప్రతిష్ట ఏం 11 గంటలకు అభిషేకం హోమం కుంకుమ అర్చన కార్యక్రమాలు నిర్వహించబడును. తేదీ 10. ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు లంద పూజ ప్రతిష్ట జోగీ ఎత్తుట సాయంత్రం నాలుగు గంటలకు పోచమ్మలకు బోనాలు తీయుట నవంబర్ 11. సోమవారం రోజున ఉదయం 9 గంటలకు పుట్టకు ధ్వని పోయుట కాటమయ్యకు పూజ సాయంత్రం నాలుగు గంటలకు శివతులు చేతి గంగ బోనం పూజ వీర దండలు రాత్రి 9 గంటల 30 నిమిషాలకు ఎల్లమ్మ కథ ఒగ్గు కథ తేదీ నవంబర్ 12. మంగళవారం రోజున ఉదయం బియ్యం కొట్నం పుస్తె మట్టలు గంటం తీసుకు రావడం మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు రేవతి నక్షత్రం యొక్క శుభ లగ్నమును రేణుక మాత కళ్యాణం జరుపబడును తదుపరి ఒడి బియ్యం పోయుట మధ్యాహ్నం ఒకటి గంటల నుండి అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు అమ్మవారు బోనాలు గావు పట్టుట తీయుట తేదీ నవంబర్ 13. బుధవారం రోజున ఉదయం అమ్మవారికి బలి శాంతి పూజ కార్యక్రమాలు మధ్యాహ్న విందు కార్యక్రమం నిర్వహించి సాయంత్రం 6 గంటలకు తిరిగి బోనాలు గృహప్రవేశం సమప్తి చేయగలము కావున భక్తులు సకాలమందు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి దేవి కృపకు పాత్రులు కాగలరని మా యొక్క ప్రార్థన ఆహ్వానించిన వారు గౌడ్ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు.

## లింగంపేట లో ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్):- శుక్రవారం లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లింగంపేట్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రేగొండ లో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



రేగొండ, మండల రిపోర్టర్ - మంతెన సురేష్, (శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మహోత్తర పుణ్యకార్యమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదినం సందర్భంగా రేగొండ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, మండలం పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు..అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు కేకు తినిపించుకుని, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం రేగొండ మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ స్కూల్ ఆవరణంలో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేత పుల్లూరి బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాల్లో పాల్గొని, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.రక్తదానం ప్రాణ దానంతో సమానమని ఆపత్కర పరిస్థితులలో ఉన్న వారికి రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజల గుండెల్లో వారు చిరస్థాయిగా నిలిచిపోవాలని కోరుకున్నారు.రక్తదానం లో భాగంగా పలువురు మండల మీడియా



మిత్రులు రక్తదానం చేయగా ఎంఎల్ఏ వారిని అభినందించారు. ప్రజా పాలనలో రైతుల సంక్షేమం కొరకు చేపడుతున్న అన్ని కార్యక్రమాలను అమలు పరుస్తూ, ఆరోగ్యానికి పథకాలు అమలుకు,అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎంజీఎం వైద్యుల సహకారంతోపాటు భూపాలపల్లి వైద్యాధికారులు, స్థానిక వైద్యాధికారి హిమబిందు సిబ్బంది నేతృత్వంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర నాయకులు ఆర్ఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి, ఎన్ ఎస్ ఆర్ సంస్థల యజమాని నాయినేని సంపత్ రావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, డైరెక్టర్ బొమ్మ కంటి రవి, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మాజీ ఎంపీపీ,పున్నం లక్ష్మీ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, జిల్లా సీనియర్ నాయకులు మోడం ఉమేష్ గౌడ్, బలే రావ్ మనోహర్ రావు, మేకల బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కట్టంగూర్ మనోహర్ రెడ్డి,గండి తిరుపతి గౌడ్, తోకల సురేందర్ రెడ్డి ఓబిసి మండల సెల్ ప్రెసిడెంట్ పొనుగోటి వీరబ్రహ్మం, బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, కోలేపాక సాంబయ్య, ప్రసంగి, గోగుల అశోక్ రెడ్డి, సందెల మధుకర్, రాంబాబు, అశోక్ ,రవీందర్, జన్ను సురేష్, కోసరి నరేందర్, మోరే నరేష్, బోయిని వినోద్ కుమార్, ముద్దమల్ల రవి, బానోతు రాజేందర్,కనకం రమేష్, మోట్టే కిరణ్ ,మాజీ సర్పంచులు బొజ్జం రవి, ముడతనపల్లి శంకరయ్య ఓం ప్రకాష్, మాజీ ఎంపీటీసీలు మైస బిక్షపతి, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, పట్టెం శంకర్, బోట్ల కవిత రవి సామ్రాట్ , పున్నం ప్రవీణ్ , ఎంకే తరుణ్ , సామల సురేందర్ రెడ్డి,మేకల రవికుమార్ తదితర గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ నాయకులు అచ్చ దేవేందర్ ముదురుకొల్ల తరుణ్ పున్నం ప్రవీణ్ బోయిని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు..

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అంబేద్కర్ యూత్....



దోమ, (శుభోదయం న్యూస్ ): దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామానికి చెందిన గూడ ఆర్మీ సతీష్, సవిత పెళ్లి వేడుకలు శుక్రవారం మోత్కూర్ గ్రామంలో ఘనంగా జరిగాయి . నూతన జంటను ఆశీర్వదించిన మోత్కూర్ అంబేద్కర్ యూత్.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## గొడుగొనిపల్లి ఇంటింటి సర్వే కార్యక్రమం ను పరిశీలించిన ఎంపిడిఓ మహేష్ బాబు....



దోమ, (శుభోదయం న్యూస్):సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ఇండ్లను గుర్తించి అట్టి ఇండ్లకు స్టిక్కరింగ్ చేయుటకు ఎనుమారటర్ లుగా 94 మంది ఉపాధ్యాయులతో 36 గ్రామ పంచాయతీలలో 11659 ఇండ్లకు స్టిక్కరింగ్ చేసి ఇండ్ల వివరాలను సేకరించడం జరిగింది.అట్టి సర్వే గూడూర్, దొంగెని కేపల్లి,దోర్నాలపల్లి, గొడుగోనిపల్లి, గోన్యనాయక్ తాండ, కేశిలమ్మ తాండ, మైలారం గ్రామంలో సర్వే కార్యక్రమామును పరిశీలించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్ బాబు, ఎంపీవో సోమలింగం, మండలంలోని అందరు ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలను, అంగన్వాడి సెంటర్లను పరిశీలించడం జరిగింది.

## 50 లక్షల రూపాయల సొంత నిధులతో సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన

ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్) : ఉత్తర భారతీయుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, గతంలో ఇచ్చిన హామీ మేరకు 50 లక్షల రూపాయల సొంత నిధులతో పటాన్చెరు సాకి చెరువు కట్టపైన సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.ఉత్తర భారతీయులు సూర్య భగవానుడిని ఆరాధిస్తూ నిర్వహించే చట్ పూజ ఉపవాస దీక్షల ముగింపు సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడి దేవాలయం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్చెరు ప్రాంతం నిలుస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో నివసిస్తున్న ఉత్తర భారతీయుల సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తగు ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ వారి అభివృద్ధికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ కుమార్, గూడెం విక్రం రెడ్డి, పృథ్వి రాజ్, శ్రీధర్ చారి, ఉత్తర భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): 10 ఏళ్లు అప్పటి పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ తెలంగాణను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పం గొప్పదని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తూ తెలంగాణ సంక్షేమం అభివృద్ధికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత పాలకులచే నిర్లక్ష్యం చేయబడ్డ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధికి కృషి చేస్తున్నాడని కొనియాడారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అభివృద్ధికి పర్యాద పదంగా పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుకు ప్రజల్లో విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. ఆ ప్రజల మద్దతుతోనే మూసి ప్రక్షాళనకు ముఖ్యమంత్రి ముందడుగు వేస్తున్నారని స్పష్టం చేశారు. తెలంగాణ యావత్ ప్రజానీకం ఆశీస్సులతో మూసి పునరుద్ధరణ పక్క సక్సెస్ అవుతుందనే నమ్మకాన్ని నీలం మధు వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చి తెలంగాణ భారతదేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

## : సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన ఛట్ పూజ ఉపవాస విరమణ కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్



పటాన్చెరు: (శుభోదయం న్యూస్):పటాన్చెరు సాకి చెరువు వద్ద సూర్య భగవాన్ దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛట్ పూజ ఉపవాస విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, సూర్య భగవానుడి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, ఉత్తర భారతీయుల ఆరాధ్య దైవమైన సూర్య భగవానుడికి ఈ ఆలయం నిర్మించడం ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, పటాన్చెరు ప్రాంతం భిన్నత్వంలో ఏకత్వానికి ఒక నిదర్శనమని, ఇక్కడ నివసించే ఉత్తర భారతీయుల సంక్షేమం కోసం పటిష్ఠ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సూర్య భగవానుడిని ఆరాధించే ఛట్ పూజతో సూర్య దేవాలయం అవసరం స్పష్టమవుతుందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, శ్రీధర్ చారి, గూడెం విక్రం రెడ్డి, సందీప్ షా, జై కిషన్, సంజయ్,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అనేక మంది ఉత్తర భారతీయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బొల్లారంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



జిన్నారం: (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద కౌన్సిలర్ చంద్రారెడ్డి , మరియు మున్సిపల్ శాఖ పార్టీ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి గారి'ల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాలమ్మ,నరసింహారాజు,స్థానిక నాయకులు సంపత్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, చక్రపాణి, విట్టల్ చారీ, రమేష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బషీర్, ఇమ్రాన్, ధర్మ రావు, శంకర్, సతీష్,సోహైల్, నవీన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారం మండల ప్రజలకు నూతన బస్సు సర్వీస్ ఏర్పాటు చేయించిన జిన్నారం మాజి ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలో సికింద్రాబాద్ జిన్నారం శివనగర్.బస్సు ఏర్పాటుకు కృషిచేసిన జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ కి మండలంలోని వావిలాల లక్ష్మీ గూడెం జిన్నారం ఊట్ల దాది గూడెం సోలక్ పల్లి రాళ్లకత్వ శివనగర్ గ్రామల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసిన బస్సును వావిలాల జిన్నారం గ్రామంలో పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించరు. గత కొన్ని రోజులుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి గ్రామాలకు పట్టణాలకు వెళ్లలేకుండా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మాజీ ఎంపీపీ జీడిమెట్ల డిపో అధికారులతో మాట్లాడి నూతనంగా 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం వేళల్లో మూడు ట్రిప్పులు సికింద్రాబాద్ జిన్నారం శివనగర్ రూట్లల్లో తిరుగుతుందని తెలిపారు ప్రజలకు ఎలాంటి సౌకర్యం లేకుండా తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ జిన్నారం మండలంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వావిలాల జిన్నారం గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని పట్టణంలో బుధవారం రోజున తెలంగాణ నవనిర్మాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన



వేడుకలను పురస్కరించుకుని స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాల్వ లింగస్వామి మరియు మహంకాళి స్వామి హాజరై కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందించబోతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారు అదేవిధంగా అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రాంతానికి అనేక నిధులు కేటాయిస్తూ అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంతాన్ని సుందరంగా నిర్మించడానికి అహర్నిశలు కష్టపడుతున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారికి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు చేశారు అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి సహకారంతో ఈ ప్రాంతానికి పవర్ ప్లాంట్ మంజూరు తో పాటు రుడాను ఏర్పాటు చేయడం జరిగింది అభివృద్ధి అంటే ఈ ప్రాంతంలో ఉపాధి కల్పించడం ప్రభుత్వ ప్రాజెక్టులను తీసుకురావడం ఆర్థికంగా ఈ ప్రాంతం బలోపేతం కావాలని వారు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో దిటి బాలరాజు, పాత పెల్లి ఎల్లయ్య, ముస్తఫా, బొమ్మక రాజేష్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, దూళికట్ట సతీష్, ఫజల్, ఆడేపు రవి, గుండేటి శంకర్, అల్లి శంకర్, కుడిదల శివ, విజయ్, ముల్లంగుల రమేష్, వెంకటరమణ,గుమ్మడి రవి,అబిద్, సన్నీ, శాంతి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోరండ్ల శారద, అనిల్, రాజు, తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీపై బురద చల్లుతున్న టిఆర్ఎస్ నేతలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి శంకర్ హెచ్చరిక



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్ (శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కార్పొరేటర్ మాజీ జడ్పీ చైర్మన్ రామగుండం కార్పొరేషన్ అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ పై బురద చల్లడం టిఆర్ఎస్ నాయకులకు సిగ్గులేదు పెద్దపల్లిజిల్లా మాజీ జడ్పీ చైర్మన్ రామగుండానికి వచ్చి తన కుల బాంధవులైన వారి కోసం మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉన్నది నీవు గత ఐదు సంవత్సరాలు పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ గా ఉన్నావు ఏ రోజైనా చైర్మన్ హోదాలో రామగుండానికి వచ్చి ఏమైనా కార్యక్రమం చేశావా ఈరోజు నువ్వు రామగుండం వచ్చి రామగుండం కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం నీకు ఎంతవరకు సమంజసం మీకు మంథని నియోజకవర్గం లో ఎమ్మెల్యే కూడా ఐదు సంవత్సరాలు కొనసాగారు మంథని లో ఏమన్నా అభివృద్ధి చేశారా ఉపాధి అవకాశాలు కల్పించారా ప్రజలకు ఈరోజు మా రాష్ట్ర మంత్రివర్యులు అనేక సంక్షేమాలు ముందుకూ సాగుతున్నాయి ఏరోజు కూడా మీ రు అభివృద్ధి చేశారా మంథనిలో గుండాయిజం రౌడీయిజం తప్ప మీరు అక్కడ చేసింది ఏమీ లేదు ఈరోజు మా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప మీరు చేసింది ఏమీ లేదు అభివృద్ధిపై మాట్లాడం నీకూ సిగ్గువేయాడం లేదాఅంతేగాని రామగుండం వచ్చి నీవు నీకు సంబంధించిన కుల వ్యక్తులు నీ కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు కోసం ఒక కులానికి సంబంధించిన వ్యక్తులు కోసం పచ్చి మాట్లాడడం చాలా సిగ్గుగా ఉన్నది మీరు గత ఐదు సంవత్సరాల లో పెద్దపల్లి జిల్లా మాజీ చైర్మన్ గా ఉన్నారు. ఏ రోజైనా రామగుండం వచ్చి నా దాఖలు లేవు నీవు చేసిన అవినీతి అక్రమాలు ప్రజలందరికీ తెలుసు ఇక్కడే కూడా ఒక మాజీ ఎమ్మెల్యే ఒక కార్పొరేటర్ వాళ్ళు చేసిన ఆర్ఎస్ఎల్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తానని డబ్బులు తీసుకోవడం జరిగింది మిగతా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అసభ్య ఆరోపనలు మానండి ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రామగుండం నిజ వర్గ శాసనసభలు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు చేస్తున్న అభివృద్ధిని చూసి కళ్ళు తెరవండి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే రామగుండం అభివృద్ధికి ముందు దశలో నడుస్తుంది అంతేకానీ రామగుండం ఎమ్మెల్యే గారు నీవ్యక్తిగతంగా విమర్శిస్తే ఊకునేది లేదు సహించేది లేదు ఇక్కడ మన రామగుండం శాసనసభ్యులు గారు చేస్తున్న అభివృద్ధిని చూడలేక మీరు అనవసరం మాట్లాడడం బురద చల్లడం చాలా బాధగా ఉన్నది మీరు మీరు చేసిన తప్పులు ప్రజలు క్షమించలేరు మీరు చేసిన ఐదు సంవత్సరాలు చేసినా మిమ్మలిని ప్రజలు ఓడించడం జరిగింది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు మా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ గారు కృషి ఏనాడు గాని రామగుండం అభివృద్ధిపై కనబడలేదా ఇకపై ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తే సహించేలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండేటి శంకర్ హెచ్చరిస్తున్నారు.

## మాదరాబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) : స్థానిక విట్టల్ నగర్ లోని అమ్మ పరివార్ అనాధ ఆశ్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశానుసారం రామగుండం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 1 అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాదరాబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల పెన్నిధి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అమ్మ పరివార్ ఆశ్రమంలో చిన్న పిల్లల మధ్య జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి పిల్లలకి పండ్లు బిస్కెట్స్ పంపిని చెయ్యడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరబోయినా రవికుమార్,సుతారి లక్ష్మన్ బాబు,గడ్డం శేఖర్,సతీష్ గౌడ్,వెంకట రమణ,కారం వినయ్,శంకర్,మీసాల సతీష్,కంకణాల రాజు, చారి, నారాయణ, హకీం,వెంకటేష్,ప్రసాద్,రామ్ చెంద్రాన్,మేడీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే" కొప్పుల మహేష్ రెడ్డి.....



దోమ, (శుభోదయం న్యూస్): దోమ మండల పరిదిలోని దాదాపూర్ గ్రామానికి చెందిన మొగులయ్య గౌడ్,కూతురి వివాహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, హాజరు అయ్యి నూతన వదు వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, సర్పంచ్ ల సంగం అధ్యక్షులు కె.రాజిరెడ్డి,సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,యువజన నాయకులు మాచెందర్ రెడ్డి,లఆశీర్వదించారు..

## సమాజాభివృద్ధిలో అధ్యాపకుల పాత్ర ఆమోఘం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఇంజినీరింగ్ విభాగంలోని అధ్యాపకుల అచంచలమైన నిబద్ధత మరియు అంకితభావాన్ని జరుపుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి. శ్రీకాంత్ ఈ రోజు చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని సందర్శించారు. వారి అమూల్యమైన కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్ ఆర్. మదన మోహన, డాక్టర్ బి. ఇందిర, డాక్టర్ జి. వనిత, డాక్టర్ అనిలా మాచర్ల అనే నలుగురు అధ్యాపకులకు ఉపాధ్యాయ దినోత్సవ జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.శ్రీకాంత్ మాట్లాడుతూ ఎఐఎంఇఆర్ సొసైటీ మిషన్ గురించి, విద్య ద్వారా సమాజాభివృద్ధిలో అధ్యాపకుల యొక్క గొప్పధనాన్ని వివరించారు. సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, మాట్లాడుతూ గౌరవనీయులైన అధ్యాపకుల అంకితభావం మరియు సహకారానికి తన అభినందనలు తెలిపారు. సిబిఐటిలో విద్యా ప్రమాణాలు మరియు విద్యార్థుల అభివృద్ధిని వారి ప్రయత్నాలు ఎలా పెంచాయో ఆయన నొక్కి చెప్పారు. ప్రొఫెసర్ నరసింహులు నేర్చుకోవడం మరియు మార్గదర్శకత్వం యొక్క సంస్కృతిని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపారు, ప్రొఫెసర్ ఆర్. మదన మోహన, డా. బి. ఇందిర, డాక్టర్. జి. వనిత, మరియు డాక్టర్ అనిలా మాచర్ల వంటి విద్యావేత్తలు దీనిని రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రములో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు, మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంట రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్ది ప్రతాప్ రెడ్డి, నరేందర్ రెడ్డి,నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మాజీ జెట్పిటిసి కుమార్ గౌడ్,జయశంకర్ గౌడ్, బాలకృష్ణ గౌడ్,అజామ్,కావలి శంకర్, అంజాత్ ఖాన్, హుస్సేన్ ,నరసింహ రెడ్డి, జుర్రు వెంకటేష్,ఇప్ప రాంరెడ్డి, మహిపాల్, ఆంజనేయులు, వినోద్ , సుధాకర్, మల్లేష్, మోహన్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు పట్ల హర్షం వ్యక్తం..

### ఎం.జె.పి.టి.సి.డబ్ల్యూ.ఆర్.ఎస్ గుంజపడుగు విద్యార్థుల సంబరాలు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి (శుభోదయం న్యూస్) : గుంజపడుగు : విద్యార్థుల శ్రేయస్సు, భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎంతో ఉదారంగా ఆలోచిస్తూ డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు చేసిన తెలంగాణ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంథని డివిజన్ గుంజపడుగు ఎం.జె.పి.టి.సి.డబ్ల్యూ.ఆర్.ఎస్ ఉపాధ్యాయులు విద్యార్థుల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ 5వ తరగతి నుండి 7 వ తరగతి విద్యార్థులకు డైట్ ఛార్జ్ రూ.950 నుండి రూ .1330 వరకు, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ .1100 నుండి రూ.1540 వరకు డిగ్రీ విద్యార్థులకు డైట్ చార్జీలను రూ.1500 నుండి రూ.2100 లకు మరియు కాస్మొటిక్ చార్జీలు 275 లకు పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యుటి సి.ఎం భట్టి విక్రమార్క, మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అలాగే జిల్లా ఇంచార్జ్ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్స్ పంచుతూ తమ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పోరండ్ల శారద ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని మార్కండేయ కాలనీలో బుధవారం రోజున తెలంగాణ నవనిర్మాత ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు పోరండ్ల శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు దిగ్విజయంగా కొనసాగించడం జరుగుతుందని తద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించబోతున్నామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు, ప్రతి ఒక్క పేదవానికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంకృషి చేస్తుందని తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సంబంధించిన పథకాలు, మహిళలుఅన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం కోసం మహాలక్ష్మి పథకాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రాంతానికి అనేక నిధులు కేటాయిస్తూ రామగుండం పట్టణాన్ని సుందరంగా నిర్మించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గారికి వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరాండ్ల శారద, ఉమా, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## బుక్కపట్నం చెరువులో బోటింగ్ ప్రారంభించిన మంత్రి సవిత



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య(శుభోదయం న్యూస్ ): సత్యసాయి జిల్లాలో పర్యాటకరంగానికి పెద్ద పీట వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న బుక్కపట్నం చెరువులో బోటింగ్ ను మంత్రి సవిత శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి జయకుమార్,శ్రీసత్యసాయి జిల్లా టిడిపి కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.అధికారులతో కలిసి బుక్కపట్నం చెరువులో మంత్రి సవిత బోటింగ్ చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి కూడా పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా సత్యసాయిజిల్లాలో పర్యాటక అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. జిల్లాలో లేపాక్షి, ప్రశాంతి నిలయం, తిమ్మమ్మ మర్రిమాను సహా ఎన్నో పర్యాటక ప్రాంతాలు ఉన్నాయన్నారు. రాయలసీమలో అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువు కూడా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోందన్నారు. ఈ నేపథ్యంలో మరింత మంది సందర్శకులను ఆకట్టుకునేలా బుక్కపట్నం చెరువులో బోటింగ్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సాయి ఆక్వా బోటింగ్ ఆధ్వర్యంలో 14 సీట్ల కలిగిన బోటుతో పాటు 4 ఫెడరల్ బోట్లు, రిస్కీ బోటు ఒకటి నడుపుతున్నట్లు తెలిపారు. త్వరలో బుక్కపట్నం చెరువు వద్ద ఫుడ్ కోర్టు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. సెలవు రోజుల్లో, పండగ దినాల్లో కుటుంబంతో కల్సి బుక్కపట్నం చెరువులో బోటింగ్ చేస్తూ సేద దీరవొచ్చునని మంత్రి సవిత తెలిపారు.ఎ- త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్ లోనూ బోటింగ్ సౌకర్యంజిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా పెనుకొండ మండలంలో ఉన్న గొల్లపల్లి రిజర్వాయర్ లోనూ బోటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఫుడ్ కోర్టుతో చిల్డ్రన్ పార్క్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. జిల్లాకు పెరుగుతున్న సందర్శకుల తాకిడి దృష్ట్యా ఉంచుకొని లేపాక్షిలో వసతి కోసం రూమ్ ల సంఖ్య పెంచడంతో పాటు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించబోతున్నామన్నారు. ఈ నెల 23న సత్యసాయి బాబా జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తిని అంతర్జాతీయ పర్యటక కేంద్రం గా అభివృద్ధి చేయడానికి టెంపుల్ టూరిజం సర్క్యూట్ అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు అమలు చేయుచున్నారని తెలిపారు.కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి, యోగి వేమన మెమోరియల్ తిమ్మమ్మ మర్రిమాను, లేపాక్షి, అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయుచున్నారని తెలిపారు, కేరళలో రాష్ట్రంలో బోటింగ్ సౌఖ్యరం ఎక్కువగా ఉన్నదని, అలాగే ఈరోజు పుట్టపర్తి నియోజకవర్గం లోని బుక్కపట్నం చెరువు వద్ద బోటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రితో కలిసి నేను పాల్గొనడం శుభ పరిణామం అని పేర్కొన్నారు, త్వరలో ఇక్కడ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని కొనియాడారు ఇక్కడికి వచ్చే యాత్రికులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించటానికి టూరిజం ఆధ్వర్యంలో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజినల్ కోఆర్డినేటర్ ఎన్ వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో...

కదిరి నియోజక వర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుదాం : సోంపాల్యం నాగభూషణం.



తనకల్లు, మండల రిపోర్టర్ – రవీంద్ర (శుభోదయం న్యూస్) రాష్ట్రములోని 175 నియోజకవర్గాలలో కదిరి నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు లో మొదటి స్థానానికి తీసుకొస్తామని, మరియు కదిరి నియోజక శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ను మొదటి స్థానంలో నిలపాలని రోజుసభ్యత నమోదు స్పీడ్ పెంచిన జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణం . ఆయన మాట్లాడుతూ మహా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసి నూట ముప్పై రోజులు అవుతుంది సూపర్ సిక్స్ పథకాలు ఏవైతే హామీ ఇచ్చారు అందులో ఒకటి ఎన్టీఆర్ భరోసా పింఛన్ చెప్పిన మాట ప్రకారం 4000 రూపాయలు మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లను ఫ్రీ అని చెప్పిన ప్రకారము ఈ నెల ఒకటో తారీఖు నాడు మహిళలకు సిలిండర్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు ప్రమాద బీమా రెండు లక్షల ఉన్నదని ఐదు లక్షల చేస్తూ బడుగు బలహీన వర్గాల్లో ఒక దేవుడిలా నిలిచిపోయిన ఘనత గౌర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని కొనియాడారు కదిరి నియోజవర్గంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్నగారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ఇన్ని కాదని వారన్నారు వేణుగోపాల్ నాయుడు బాదుల్లా మహబూబ్ బాషా అజయ్ కుమార్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దిగి రైతు కూలీ మృతి

### సంఘటన స్థలానికి చేరుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ కట్ట కింద పల్లి గ్రామంలో ఓ బావి వద్ద విద్యుత్ మోటార్ ను బయటికి తీసుకునే సమయంలో రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామానికి చెందిన దాసరి రామాంజనేయులు(43) అనే రైతు అకస్మాత్తుగా బావిలో పడి మృతి చెందాడు. వివరాలలోకి వెళితే మోటారు మరమ్మత్తు కోసం బావిలో దిగి ఊపిరాడక నీటిలో మునిగి పోయి మృతి చెందాడు. మృతునితోపాటు పలువురు కూలీలు కూడా కూలి పని నిమిత్తం ధర్మవరం మండలం కట్టకిందపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలోకి వెళ్లారు. బావిలో పుష్కలంగా నీళ్లు ఉండటం వల్ల బావి అడుగుభాగాన పాడైపోయిన మోటార్ ను పైకి లాగే ప్రయత్నం చేశారు. బావి అడుగుభాగంలో ఉన్న మోటారుకు తాడు కట్టేందుకు నీళ్లలో మునిగాడు. అయితే బావిలో ముళ్ళపదలు ఎక్కువగా ఉండటంతో వాటిని తగులుకొని బయటకు రాలేక ఊపిరాడిక బావిలోనే మృతి చెందాడు. ఈ విషయాన్ని తోటి కూలీలు గ్రామస్తులకు సమాచారం అందించడంతో రూరల్ ఎస్సై శ్రీనివాసులు ఫైర్స్ సిబ్బందికి సమాచారాన్ని అందించారు. వారి సహకారంతో బావిలో ఉన్న నీటిని తోడి ప్రయత్నం చేసి మృతుని కోసం గాలింపు చర్యలు చేపట్టిన రాత్రి వరకు దొరకలేదు. మృతదేహం కోసం పోలీసులు ఫైర్ ఇంజన్ సిబ్బంది కూడా ఎంత ప్రయత్నం చేసినా ఫలితం శూన్యమైంది. ఈ సమాచారాన్ని అందుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ఆర్డీఓ మహేష్, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎన్డీఏ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు, బిజెపి నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన విషయాన్ని ఆరా తీశారు. మృతునికి భార్య తోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటన గ్రామాన్ని విషాదంలో ముంచేసింది.పరిటాల సునీత మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వ మా అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలుపుతూ, ఆ కుటుంబానికి సంతాపం తెలిపారు.

## రీఓపెన్ గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి సారించి పరిధిలోని సమస్యను పరిష్కరించండి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : రీ ఓపెన్ గ్రీవెన్స్ పై ప్రత్యేక దృష్టి ఉంచి చట్ట పరిధిలో సమస్యను పరిష్కరించవలెనని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మవరం డివిజన్ రెవెన్యూ కార్యాలయంలోని సమావేశం మందిరంలో పలు రెవెన్యూ అంశాలపై, సాగు నీటి సంఘాల ఎన్నికలపై, ఓటర్ల జాబితా సవరణపై, కోర్టు కేసులు, ఈ ఆఫీస్, గ్రామసభలు, పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ధర్మవరం డివిజన్ అధికారి మహేష్, డివిజన్ పరిధిలోని ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేర్లు, ఎమ్మార్వోలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల నందు, స్వీకరించిన దరఖాస్తులు పురోగతి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారికంగా ఆదేశించారు, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన వినతలు సకాలంలో పరిష్కరించవలనని తెలిపారు. నాటినుండి నిర్వహించబోవు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమనందు తప్పనిసరిగా ప్రజల నుంచి వచ్చిన వినతులను రిజిస్టర్ నందు నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుదారుడు కోరిన సమస్యకు అనుగుణంగా ఎండార్స్మెంట్ స్పీకింగ్ ఆర్డర్ కచ్చితంగా దరఖాస్తుదారులకు అందజేయాలి అని తెలిపారు. జిల్లాలో 46 వినియోగ సంఘాలకు సంబంధించి ఓటర్లు జాబితా తయారీ, పోలీస్ స్టేషన్ గుర్తింపు, ప్రచురణ సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణపై ఇప్పుడే అయింది అని, తప్పనిసరిగా బిఎల్ఎల్లో అందుబాటులో ఉంటూ ఓటర్ల నుండి స్వీకరించిన ఫారం 6,7,8 దరఖాస్తులను స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి ఎన్నికల నమోదు అధికారికి ప్రతిపాదనలు పంపి వచ్చిన క్లైమూను పరిష్కరించాలని తెలిపారు. రికార్డు రూములు నిర్వహణ ప్రభుత్వ నిబంధనల మేరకు ఉండే విధంగా తగు రక్షణ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భూ కేటాయింపు ప్రతిపాదనను సకాలంలో పంపుతూ తిరస్కరించిన ముటేషన్లను 15 రోజులకు ఒకసారి ఆడిటింగ్ చేస్తూ నిరూపించాలని తెలిపారు. ఆ ఆడిటింగ్ నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని తెలిపారు. రీ వెరిఫికేషన్ ను జిల్లా యంత్రాంగం నిర్దేశించిన సమయంలోనే పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, హత్య నిరోధక చట్టం 1989 మేరకు అందజేసే నష్టపరిహారమును సకాలంలో అందజేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డి ఎ వో కతిన్ కుప్రా, లక్ష్మీదేవి, స్థానిక ఎమ్మార్వో నరేష్ లతోపాటు డివిజన్ పరిధిలోని రెవెన్యూ విభాగానికి సంబంధించిన అందరూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోండి : ఆర్డిఓ మహేష్




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9 వ, 10వ తేదీలు, 23వ, 24వ తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బిఎల్ఓ ల ద్వారా పోలింగ్ బూతులలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నూతన ఓటు,చేర్పులు మార్పులు తదితర విషయాలను పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఫారం-6 లో 18 సంవత్సరాలు నిండిన వారు ఓటును నమోదు చేసుకొనుట, ఫారం-7 లో తొలగింపులు, మృతి, డబుల్ ఎంట్రీ, ఇల్లు మార్పులు, వివాహమై వెళ్ళిన వారు, అదేవిధంగా ఫారం-8 చేర్పులు మార్పులు లను బి ఎల్ ఓ ల దగ్గరకు వెళ్లి మార్పు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ ప్రత్యేక ఓటర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రిటైర్డ్ జడ్జి కిష్టప్పను సన్మానించిన బహుజన చైతన్యవేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది వరామకృష్ణ



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ ): బహుజన చైతన్య వేదిక ద్వారా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపడుతూ బహుజనుల సమస్యలు పరిష్కారానికి చట్టపరిధిలో పనిచేస్తూ పేద ప్రజలకు న్యాయం చేస్తున్న బహుజన చైతన్యవేదిక సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నాను అని రిటైర్డ్ జిల్లా జడ్జి కిష్టప్ప తెలిపారు. శుక్రవారం రిటైర్డ్ జడ్జి కిష్టప్ప పెనుకొండ మండల పరిధిలోని గుంటూరు గ్రామం కు హైకోర్టు న్యాయవాది బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆహ్వానం మేరకు శివరామకృష్ణ నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి కిష్టప్పను బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో బిసివి బృందం రిటైర్డ్ జడ్జి కిష్టప్పని సన్మానించి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి కిష్టప్ప బహుజన చైతన్య వేదిక కు పలు సూచనలు చేశారు. బహుజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్య చాలా ముఖ్యమని అందుకోసం బహుజనులను చైతన్యపరిచి వారి పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యతో సమాజంలో అసమానతలు తొలగుతాయని తెలిపారు. విద్యాభివృద్ధికి అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రభుత్వాల నుండి అందే సహాయాన్ని వారికి తెలియపరిచే కార్యక్రమాలను బహుజన చైతన్యవేదిక చేపట్టాలని సూచించారు. గ్రామాలలో బహుజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలో న్యాయం జరిగేందుకు కృషి చేయాలని అందుకోసం బహుజన చైతన్య వేదిక బృందం ఎనలేని కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ, ఈయన సోదరుడు మల్లికార్జున, గౌరవాధ్యక్షులు వెంకటేశులు, కోశాధికారి రామాంజనేయులు, గౌరవ సలహాదారు నరసింహులు, మీడియా కోఆర్డినేటర్ క్రిస్టఫర్,ఎల్లోటి హనుమంతు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పై పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించాలి

### జిల్లా సహాయ మలేరియా అధికారి లక్ష్మీనాయక్




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : డెంగ్యూ వ్యాధిపై పూర్తిగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా సహాయ మలేరియా అధికారి లక్ష్మీనాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శివానగర్ లో జిల్లా సహాయ మలేరియా అధికారితోపాటు సబ్ యూనిట్ మలేరియా అధికారులు పర్యటించి డెంగ్యూ వ్యాధిపై ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి తొట్టెలలో నీటిని నిల్వ ఉంచరాదని తెలిపారు. రాత్రి సమయాలలో ఇంటిలో వేపాకు పొగ వేసుకోవాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే ను ఫ్రైడేను పాటించాలని తెలిపారు. వెక్టార్ కంట్రోల్ ఇష్యూస్ గురించి కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవగాహన విషయంలో అధికారులు నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు జయరాం నాయక్, గోపీనాయక్, వెంకటేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిగిచెర్ల గ్రామంలో పొలాల పరిశీలన



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సహాయకులు సనావుల్లా, సహాయ వ్యవసాయ సంచాలకులు ధర్మవరం కృష్ణయ్య ,మండల వ్యవసాయ అధికారితో కలిసి చిగిచెర్ల గ్రామంలో రైతుల పొలాలు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రాఘవరెడ్డి చెందిన కందిపొలం పరిశీలించి చీడ పీడలు ఉనికిని పరిశీలించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కంది లో కాయ తొలుచు పురుగు నివారణ కోసం స్పైనోసాడ్ 60ఎంఎల్ ఎకరాకు పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు. అలాగే చిగిచర్ల ఓబిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఆముదం,వేరుశనగ వరి పంట పొలాలు పరిశీలించడం జరిగింది అని, అక్కడ కూడాఅముదం పంటలో బూజు తెగులు నివారణకు ప్రోపికోనజోల్ 1ఎంఎల్ లీటరుకు పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు. వరి పంటలో దోమపోటు నివారణకు పెక్సీలాన్ 94ఎంఎల్ ఎకరాకు పిచికారి చేయవలసిందిగా సూచించడం జరిగిందన్నారు. రబిలో సాగు చేసిన వేరుశనగ పంట మొదటి దశలో వేప నూనె ఎకరాకు లీటరు చొప్పున పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. తదుపరి పూత దశలో ఎకరాకు 200 కిలోలు జిప్సం వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయాధికారి ముస్తఫా ,వి హెచ్ ఏ భార్గవ్, డి ఆర్ సి ఏ. ఓ.అబ్దుల్ అలీ ,లక్ష్మీనారాయణ ఏఈఓ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దామోదర దీపోత్సవం!




ధర్మవరం, నియోజకవర్గంలో ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం ఇస్కాన్ ఆధ్వర్యంలో ధర్మవరం పాండురంగస్వామి సర్కిల్ వద్ద హరే రామ హరే కృష్ణ కార్యక్రమం కార్తీక దామోదర్ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు జగతికి శ్రీ కృష్ణుడు కాపాడే దైవం అని భజనలు చేసారు భక్తులకు ప్రసాదం పంపిణీ చేసారు పలువురు భక్తులు, మహిళలు అధిక సంఖ్య లో విచ్చేసి కార్తీక దీపాలు వెలిగించి జై శ్రీ కృష్ణ అంటూ ప్రార్థించారు అనంతరం ఇస్కాన్ శ్రీ కృష్ణ మాధవ దాస్ మీడియా తో మాట్లాడుతూ ఇస్కాన్ ధర్మవరం వారి కార్తీక దీపోత్సవాన్ని పాండురంగ స్వామి ఎన్టీఆర్ సర్కిల్ నందు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారని అందులో భాగంగా కృష్ణుని యశోదమ్మ కట్టేసినటువంటి లీల ఏదైతే ఉందో దాన్ని దామోదర లీల అంటారని తెలిపారు ఆ లీలని ప్రశ్నిస్తూ 8 శ్లోకాలతో కూడుకున్నటువంటి దామోదర అష్టకాన్ని ఆలపించి కృష్ణుడికి యశోదమ్మకి ప్రతి సంవత్సరం ఒక నెలపాటు పౌర్ణమి నుంచి పౌర్ణమి దాకా దామోదర హారతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమం లో ఇస్కాన్ శ్రీ కృష్ణ మాధవ ధామ్, వసుంధర, అనంతమ్మ, శ్యాం సుందర్, శుభంగ్ గోపి రాజ్, శంకర్ నాధ్ గోవిందదాస్ మరియూ ధర్మవరం వాసవి మహిళా మండలి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం గ్రామంలో 'రీ' సర్వే భూ - సమస్యల పరిష్కార గ్రామసభలో......

ప్రభుత్వ భూముల పరిరక్షణకు వినతి అందించిన చిప్పాడ రామారావు




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన.ఈ. మర్రిపాలెం రెవిన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ పరవాడ మండలం, ఈ.బోనంగి రెవెన్యూ, కె.గొర్లివానిపాలెం గ్రామ స్థిర నివాసి చిప్పాడ రామారావు శుక్రవారం తాసిల్దార్ పరవాడ మండలం ఎస్.వి.అంబేద్కర్ వారికి వినతి పత్రం సమర్పించారు.పరవాడ మండలంలో భూముల'రీ'సర్వే పూర్తయిన ఈ. మర్రిపాలెం రెవెన్యూ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల ననుసరించి శుక్రవారం మండల తాసిల్దార్ ఎస్.వి.అంబేద్కర్ వారు జరిపిన 'రీ' సర్వే భూ -




సమస్యల పరిష్కార గ్రామసభలో వినతిపత్రం సమర్పించడమైనది. ఈ. మర్రిపాలెం రెవెన్యూ గ్రామం పరిధిలో గల నీటి ప్రవాహ భూములు, గుట్టలు, వాగులు, స్మశానం, నుయ్యి, పాఠశాలలు, కందకములు,పంట కాలువలు, ప్రభుత్వ రోడ్లు, బందలు, చెరువులకు సంబంధించి వినతి పత్రంలో విన్నవించుకున్నాము.ఇందుకు సంబంధించి రెవిన్యూ గ్రామసభను సంయుక్తంగా నిర్వహిస్తున్న రెవిన్యూ మరియు సర్వే విభాగం అధికారులు ప్రభుత్వ భూముల పరిరక్షణకు కేటాయించిన రిజిస్టర్ లో నమోదు చేసి వరుస నెంబర్ – 7 జారీ చేసి యున్నారు

## బాలికా విద్యతోనే నవ సమాజ స్థాపన



రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): నవ సమాజ స్థాపన బాలికా విద్యతోనే సాధ్యమవుతుందని ఎంపీడీవో సరోజినీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ ఆధ్వర్యంలో 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఆడపిల్లలను చదివించడంతోపాటు, వారి రక్షణకు సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాల నివారణ, బాలికల భద్రత కల్పనపై ప్రజలకు అవగాహన కల్పిస్తే బాలికలకు సంపూర్ణ విద్య అందుతుందన్నారు.బాలికా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు నాగమణి, శ్రీదేవిలు మాట్లాడుతూ బాలికల పూర్తి చదువు.. దేశ భవితకు వెలుగు అన్నారు. బాల్య వివాహాల చట్టాన్ని పటిష్టంగా అమలు పరచడం ద్వారా బాలికలు ఉన్నత స్థాయి విద్య చదివేందుకు అవకాశం ఉంటుందన్నారు.బాలికా విద్యతోనే భవిష్యత్ సమాజంలో మార్పు వస్తుందన్నారు. చదువులు రాణించేందుకు బాలికలకు అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బాలికల హక్కులు, చట్టాల ప్రాముఖ్యతను వివరిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. ప్రతి బాలిక తనకు తానే ఒక ఆయుధంగా మారాలని, నేర్చుకునే ప్రతి అక్షరాన్ని పదునుగా మలుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కృష్ణారెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ రెడ్డి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరాయకొండ చేపల మార్కెట్ ని సందర్శించిన మంత్రి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య(శుభోదయం న్యూస్ ): సింగరాయకొండ చాపల మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని మంత్రిని కోరిన వ్యాపారులు ,పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు మరుగుదొడ్లు నిర్మిస్తామన్న. చేపల మార్కెట్ లో పార్కింగ్ కి స్థలం కేటాయించడంతోపాటు, మరుగుదొడ్లు నిర్మిస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం నాడు మంత్రి ప్రకాశం జిల్లా సింగరాయకొండ చేపల మార్కెట్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని వ్యాపారులు మంత్రిని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు సిబ్బందికి మరుగుదొడ్లు కూడా నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మార్కెట్లో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# చిలకలూరిపేట లోనే విస్తరిస్తున్న స్పెషాలిటీ వైద్య సేవలు: ప్రత్తిపాటి..

కందిమళ్ల స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన ప్రత్తిపాటి,లావు శ్రీకృష్ణ దేవరాయలు, మైలవరపు కృష్ణ తేజలు



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): గతంలో మెరుగైన వైద్యం కోసం గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ ల వైపు ప్రజలు చూసే పరిస్థితి ఇటీవల కాలంలో తగ్గిపోయిందని, అన్ని సదుపాయాలతో కూడిన, మెరుగైన వైద్య సేవలు చిలకలూరిపేటలోనే ప్రస్తుతం అందుబాటులోకి




వచ్చాయని తెలిపారు. కందిమళ్ల హాస్పిటల్స్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మట్లాడుతూ.., నాణ్యతతో కూడిన వైద్యాన్ని ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో ఇక్కడ ఇంత అధునాతన సౌకర్యాలతో ఆసుపత్రిని నిర్మించిన డాక్టర్ కందిమళ్ళ వాసుదేవ అంకమ్మ చౌదరిని అభినందించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ లతోపాటు పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రఫాని తదితరులు పలు విభాగాలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

## పల్లె పండుగ పనుల పురోగతి, నాణ్యతపై ఆకస్మిక తనిఖీలు..



చిలకలూరిపేట,పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): నియోజకవర్గంలో జరుగుతున్న పల్లె పండుగ అభివృద్ధి పనుల పురోగతి, నాణ్యతపై శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డైరెక్టర్ కృష్ణతేజ. నియోజకవర్గంలోని 3గ్రామాల పరిధిలో సుడిగాలి పర్యటనలు చేసి కాంట్రాక్టర్లు, అధికారుల నుంచి పనులకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించారు. వేగంలో, నాణ్యతలో ఎట్టిపరిస్థితుల్లో రాజీపడకూడదని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే బొప్పూడి, మద్దిరాల, లింగంగుంట్లలో జరుగుతున్న సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులు, తాగునీటి పథకం, హార్టికల్చర్ పనులను వారు ముగ్గురు పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. మద్దిరాల నవోదయ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి పల్లె పండుగలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, చిలకలూరిపేట నియోజకవర్గంలో జరుగుతున్న పనుల తీరును పరిశీలించేందుకే ఈ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగిందన్నారు. అలానే ఐఏఎస్ అధికారి కృష్ణతేజ చిలకలూరిపేట ఆణిముత్యమని కొనియాడిన ప్రత్తిపాటి ఆయన కేరళలో ఉన్నా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నా జాతీయ స్థాయిలో చిలకలూరిపేటకు, పల్నాడుకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. ఆయనతో కలిసి ఈ మూడు గ్రామాల్లో పనుల పర్యవేక్షించడం తో పాటు మొక్కలు నాటే కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషం కలిగించిందన్నారు. రానున్నరోజుల్లో చిలకలూరిపేట అభివృద్ధిలో కృష్ణతేజ పాత్ర చాలా కీలకమని, గతంలో కన్నా ఇంకా ఎక్కువ అభివృద్ధిలో తీసుకెళ్లే దానికి కృష్ణతేజ సహకారం పేటకు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లింగంగుంట్లలో మంచినీటి పథకానికి ఎప్పటి నుంచో పైప్‌లైన్ లేదని తన దృష్టికి తెచ్చారని, మాట్లాడి వెంటనే చేపిస్తామని చెప్పారన్నారు. ఇదే సమయంలో రైతులు ఎంతోకాలంగా సాగు చేస్తున్న పత్తి, వరి, శనగ, ఇతర పంటల కన్నా ఉద్యాన సాగు మరింత లాభదాయకంగా ఉంటుందని కృష్ణతేజ చెప్పారన్నారు. ఉపాధి హామీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటికి ఎక్కువగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. నీటి లభ్యత ఎక్కడ ఉందో అక్కడ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింకర్లు కూడా ఇస్తామని చెప్పారన్నారు. అనంతరం మాట్లాడిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కృష్ణతేజ బొప్పూడి, మద్దిరాల, లింగంగుంట్లలో సీసీ రహదారులు, హార్టికల్చర్ పనులను పూర్తిగా పరిశీలించామన్నారు. మంచి నాణ్యతతో పనులన్నీ జరుగుతున్నాయని, నరేగా పనులకు, పంచాయతీరాజ్ పనులకు పూర్తిగా సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. హార్టికల్చర్‌ను పెద్దఎత్తున ప్రోత్సహించాలని అనుకుంటున్నామని, ఆ హార్టికల్చర్‌లో వస్తున్న రాయితీలు ఏంటి?, దానివల్ల కలిగే ఉపయోగాలు ఏంటో త్వరలోనే గ్రామసభలు పెట్టి వాటిల్లో హార్టికల్చర్ ప్రాముఖ్యతను తెలియజేసి ఎంతవరకు వీలైతే అంతవరకూ హార్టికల్చర్‌ను అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన మాకవరపాలెం వీ ఆర్ ఓ



ఏపీ స్టేట్ బ్యూరో - ఆచంట ఆనంద్ దక్షిణా మూర్తి (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం, భీమబోయినపాలెం గ్రామానికి చెందిన ఆర్. దేముడ్డమ్మ తన ఇద్దరి కుమారులు శంకరం, అప్పలనాయుడు మధ్య 7.015 సెంట్ల భూమికి సంభందించి లావాదేవీలు నడుస్తున్నాయి. ఈ విషయం మీద ల్యాండ్ మ్యుటేషన్ చేయడానికి ఇద్దరు కలిసి గ్రామ వీఆర్ వో ని కలవడానికి వెళ్లగా అయ్యన పని చేస్తాను కాకపోతే సక్రమంగా పని పూర్తికావాలంటే ?. 15,000/- ఇవ్వాలి అని వాళ్ళని డిమాండ్ చేసారు. గ్రామస్తులు ఏమి చెయ్యాలో తెలియక విశాఖపట్నం లో గల అవినీతి నిరోధక శాఖ వాళ్ళని కలవగా వారు వచ్చి మాకవరపాలెం, తామరం, భీమబోయినపాలెం, శెట్టిపాలెం వీఆర్ వో అయ్యిన పరవాడ లక్ష్మణ్ రావు ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతని పేరు మీద మరియు అతని బావమరిది పేరు మీద ఇలా అక్రమంగా సంపాదించినా ఆస్తులు ఎన్నో ఉన్నాయి అని వచ్చిన ఏసీబీ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కు ఘన సన్మానం




యాడికి మండల రిపోర్టర్- బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ లో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎం.రాజ్ కుమార్ గుంతకల్ డివిజన్ రెవెన్యూ అసోసియేషన్ కి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు మరియు విఆర్ఏలు పూలమాలలతో సత్కరించి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని కచ్చితంగా నిలబెట్టుకుంటానని అంకిత భావంతో పనిచేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు శిక్షణా కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టంగుటూరి (శుభోదయం న్యూస్) :- పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా ఆహార పంటలు పండించాలని తెలియజేస్తూ మండల పరిధిలోని కొణిజేడు ఆలకూరపాడు గ్రామాల్లో శుక్రవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టంగుటూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టంగుటూరు మండల వ్యవసాయ శాఖ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ పెరుగుతున్న దేశ జనాభా దృష్ట్యా పొగాకు రైతులు ఆహార పంటల వైపు మొగ్గు చూపాలని ఈ క్రమంలో మినుము సెనగ పంటలు పండించాలన్నారు. ఈ సందర్భంగా మేలైన విత్తన రకాల ఎంపిక సమగ్ర ఎరువులు యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ గురించి రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సంచాలకులు ఎం లింగారావు వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు కుమారి సౌమ్య వారి సిబ్బంది ఆయా గ్రామాల రైతులు రైతు నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పోరు కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా పోరు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక సుందరయ్య భవనం సెంటర్ నుండి గ్రూప్ మీటింగు, కరపత్రాలు పంపిణీ చేసిన సిపిఎం నాయకులు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. పనులు లేక యువత వలస పోతున్నారని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి చేసి వలసలు నివారించాలని కోరారు. ప్రజ లకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించకపోతే పాలకుల ఇష్టానుసారంగా ప్రజలపై భార మోపుతారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించే అంతవరకు సిపియం ఆధ్వర్యంలో పోరాటం ఆగవని అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ ఖాదర్ భాషా, చల్ల వెంకటేశ్వర్లు, యాట వీరనారాయణ, కే శంకర్, షేక్ మదరమ్మ, నాయబ, అల్లా బక్ష, పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ ఉగ్ర, పువ్వాడి, యారవ



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు లోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం మాజీ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ సోదరుడు ప్రభు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో కొండిశెట్టి రమణయ్య, విశ్వనాధుని సత్యనారాయణ, మెంటా నరసింహారావు, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, విశ్వనాధుని రాజేంద్ర, పాలపర్తి వెంకటేశ్వర్లు, షేక్ కాజా రహమతుల్లా, సోమిశెట్టి శ్రీనివాసులు, మొగుల్లూరు మధు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ క్షేత్ర యాత్ర బస్ సర్వీసులను భక్తులు వినియోగించుకోగలరు

మమ్మద్ నయనా బేగం, ఆర్టీసీ డిఎం కనిగిరి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కార్తీక మాసం లో భక్తుల సౌకర్యార్థం కనిగిరి ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఈనెల 13, 23, డిసెంబర్ 14 వ తేదీల్లో క్షేత్రయాత్ర సర్వీసులు ఏర్పాటు చేసినట్లు కనిగిరి ఆర్టీసీ డిఎం మమ్మద్ నయనా బేగం తెలిపారు. శుక్రవారం పామూరు ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ భక్తుల కోరిక మేరకు కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కాంచీపురం, అరుణాచలం, తిరుత్తని, శ్రీకాళహస్తి మొత్తం ఆరు క్షేత్రాలు క్షేత్ర యాత్ర ద్వారా భక్తులకు చూపడం (దర్శనం) జరుగుతుందన్నారు. టికెట్ ధర ఒక్కొక్కరికి 2200 అని బస్సు ఆయా తేదీల్లో రాత్రి 10 గంటలకు కనిగిరి డిపోలో బయలుదేరుతాయని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు 9959225701 నంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర యాత్ర కరపత్రాలను స్థానిక ఆర్టీసీ సిబ్బందితో కలిసి ఆమె ఆవిష్కరించారు. పామూరు ఆర్టీసీ బస్టాండు సమస్యలను పరిష్కరిస్తాను ఆర్టీసీ బస్టాండ్ లో పలు సమస్యలు తన దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్ ఆవరణలో జిల్లా చెట్ల తొలగింపు చేపట్టి బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆమె సూచించారు. ప్రయాణికులకు కూర్చోవడానికి వీలుగా చైర్లు, మంచినీరు, ఫ్యాన్లు ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# కిక్ ఫుల్....యాక్షన్ నిల్



ప్రకాశం జిల్లా బ్యూరో - (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం లోని పలు మండలాల్లోని పలు గ్రామాల్లో ఏటీఎంలో నగదు డ్రా చేసినట్లు ఎనీ టైం మద్యం ( ఏటీఎం) అందుబాటులో ఉండడంతో గ్రామాల్లో సాయంత్రం అయితే చాలు మద్యం గ్లాసులు గలగల మంటూ ఎప్పుడు ఎక్కడ ఎలా గొడవలు స్టార్ట్ అవుతాయో అర్థం గాని పరిస్థితి నెలకొన్నదని పలువురు మహిళలు తెలిపారు. సంబంధిత అధికారులు అక్రమ మద్యం అమ్మకాలను నివారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గోకులం షెడ్లు ఫుల్ - ప్రోగ్రెస్ నిల్! తక్షణమే చర్యలు తీసుకోండి!!

### జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి జోసఫ్ కుమార్



టంగుటూరు, మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) :ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో శాంక్షన్ అయిన గోకులం షెడ్ల పనితీరును జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి) జి జోసఫ్ కుమార్ శుక్రవారం టంగుటూరు మండలంలో పలుచోట్ల పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరు మండలంలో గోకులం షెడ్లు 76 వరకు శాంక్షన్ అవ్వటం జరిగిందని కేవలం తొమ్మిది మాత్రమే పనితీరులో ఉన్నాయన్నారు. ఈ క్రమంలో తక్షణమే సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడి ప్రోగ్రెస్ లోకి తీసుకురావాలని సంబంధిత ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అధికారులను తదితర మండల స్థాయి అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ పర్యటనలో ఏపీవో మారెళ్ళ సుభాషిణి ఎంపీడీవో ఆర్ దేవసేన కుమారి వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కామటి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్) :- ఎల్లారెడ్డి: మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి గారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా జన్మదిన వేడుకలో పాల్గొన్నారు.ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకావతలి, మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్, మాజీ ఎంపీటీసీ పట్టెం రాంచందర్, అడ్వలింగాల శ్రీనివాస్ రెడ్డి, అన్నాసాగర్ అశోక్ రెడ్డి, కాశిరం, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ కోఆప్షన్ రఫిక్, సుదర్శన్ చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగం శంకయ్య మరియు సబ్దల్పూర్ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దృష్టి లోపం పరీక్షలు అవసరం మోడరన్ కంటి వైద్యశాల వైద్యాధికారులు




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): చదువుతో పాటు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు పౌష్టిక ఆహారం తో పాటు దృష్టి లోపం పై అవగాహన కల్పించడం ప్రతి ఉపాధ్యాయుడి భాధ్యత అని మోడరన్ కంటి వైద్యశాల వైద్యాధికారులు పిలుపు ఇచ్చారు. శుక్రవారం సింగరాయకొండ గీతం విద్యాసంస్థల లో పాఠశాల యాజమాన్యం లక్ష్మణరావు చొరవతో విద్యార్థుల కొరకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గీతం విద్యాసంస్థలు నిర్వాహకుడు లక్ష్మణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువు ఆరోగ్య భద్రత పై శ్రద్ధ చూపడం తో పాటు దృష్టి లోపం రాకుండా చూసుకోవాలని విద్యార్థులను కోరారు. కంటి కి విశ్రాంతి అవసరం ఉంటుందని దాన్ని దృష్టి లోపం రాకుండా చ్చు సుకోవలని పిలుపు ఇచ్చారు. ఒంగోలు మూడరన్ కంటి వైద్య శాల యాజమాన్యం గీతం విద్యాసంస్థల ఆహ్వానం మేరకు వచ్చి విద్యార్థుల దృష్టి లోపాలు దృష్టి లోపం రాకుండా ఉండాలంటే విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గురించి అవగాహన కలిగివుండాలని కోరారు. ఈ సందర్భంగా మోడరన్ కంటి వైద్యశాల సిబ్బంది, గీతం విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికిసహకరించండి- ఏ ఈ జడరాయ



బిట్రగుంట(శుభోదయం న్యూస్ ): బోగోలుమండలంలోని గ్రామాలలో శనివారం ఉదయం తొమ్మిదిగంటలనుండి మధ్యాహ్నంరెండుగంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులుసహకరించాలని మండలవిద్యుత్ శాఖ ఏఈ జడరాయ కోరారు. మండలంలోఉన్న సబ్ స్టేషన్ల నిర్వహణ, విద్యుత్ తీగలకుఅడ్డంగాఉన్న చెట్లతొలగింపు, 11 కెవి విద్యుత్తులైన్ల నిర్వహణ, మరియుఇతరపనులకొరకై సిబ్బందిపనిచేయుచున్నారని వినియోగదారుల ఎవిషయాన్ని గమనించివిద్యుత్ అంతరాయానికి సహకరించాలన్నారు.

## ఆర్ ఎస్ ఆర్ లో న్యూస్ లెటర్ ప్రారంభం



బిట్రగుంట:(శుభోదయం న్యూస్ ):బోగోలుమండలం కడనూతలలోని రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సాయంత్రం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ "ఎలెక్ట్రాన్" పేరుతో న్యూస్ లెటర్ ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ఈ న్యూస్ లెటర్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు సంబంధించి అన్ని వివరాలు అంటే సెమిస్టర్ వైజ్ డిపార్ట్మెంట్లో జరుగుతున్న అన్ని కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ప్లేస్ మెంట్ సెల్ కండక్ట్ చేసినటువంటి వివరాలు, సెమినార్స్, వర్క్ షాప్స్ తదితర వివరాలు ఈ న్యూస్ లెటర్ నందు పొందుపరచడం అలాగే పిల్లలకు అందజేయడం యూనివర్సిటీ వారికి తెలియ జేయుటకు ఎంత గాను దోహదపడుతుందని తెలిపారు. ఈ న్యూస్ లెటర్ ను కళాశాల ఏవో ఆర్ వి రమణారెడ్డి, ఈసీ ఈ హెచ్ ఓ డి సునీల్ రెడ్డి మరియు అన్ని విభాగాల అధిపతులు కలిసి ఓపెన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నందు అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దీపాంజలి నగర్ లోపలకు వెళ్లేందుకు స్థానిక ప్రజలకు అనుమతి ఇవ్వాలి... కృష్ణం నాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో ( శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరిధిలో ఉన్న ఎన్టీపీసీ సింహాద్రి పవర్ ప్రాజెక్ట్ యొక్క స్థానిక దీపాంజలి నగర్ క్వార్టర్స్ ?? హాస్పిటల్స్, దేవాలయాలు, మెడికల్ స్టోర్స్, బ్యాంకింగ్ సదుపాయాలు, స్కూల్స్, హెరిటల్ సూపర్ మార్కెట్లు, ప్రజలకు నిత్యవసరాలకు ఉపయోగపడే వాటి కొరకు స్థానిక ప్రజలకు లోపలికి వెళ్లే అనుమతి ఇవ్వాలని ఉత్తరాంధ్ర జిల్లా బీసీ ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు ఒక ప్రకటనలో కోరారు. కానీ ఈరోజు పరిస్థితి బయట ప్రజలకు ఉపయోగపడకుండా కనుమరుగు అవుతున్నాయి.. గత కొన్నిరోజులుగా స్థానిక ప్రజలను ఆసుపత్రి, బ్యాంకింగ్ సేవలు నిమిత్తం క్వార్టర్స్ లోపలకు పంపించటం లేదు దీనిపై ఎన్టిపిసి యాజమాన్యంతో స్థానిక ఉమ్మడి ప్రభుత్వ పాలకులు, పరిశ్రమల సంఘ నాయకులు, ఎన్టీపీసీ కంపెనీ పరిధిలో గల సర్పంచులు, ఎంపీటీసీలు చొరవ తీసుకొని బయట ప్రజలకు అవసరం నిమిత్తం క్వార్టర్స్ లోపలకు పంపే విదంగా చర్యలు చేపట్టమని.కృష్ణం నాయుడు కోరుచున్నారు.

## విద్యుత్ చిరు ఉద్యోగిపై గురజాల ఏడి శ్రీనివాసరావు ప్రతాపం




కారంపూడి మండల రిపోర్టర్ కె. సాగర్ (శుభోదయం న్యూస్ ):విద్యుత్ ఉద్యోగి రామాంజనేయులు తనను చంపుతానని బెదిరిస్తున్నాడంటున్న షిఫ్ట్ ఆపరేటర్ కాశిరావుకారంపూడి మండలం గాదేవారిపల్లి సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ గా పని చేస్తున్న వెంకట కాశీరావు ను ను గురజాల ఏ డి ఏ మారం శ్రీనివాసరావు ఉద్యోగం నుండి తనని వెంటనే వెళ్లిపోవాలని బెదిరిస్తున్నట్లు కాశి రావు తెలిపారు. కారంపూడి సబ్ స్టేషన్ లో ఎల్ డి సి గా పని చేస్తున్న రామాంజనేయులు ఫోన్లో నుండి ఏడి శ్రీనివాసరావు తనను ఉద్యోగం వదిలి వెళ్లిపోవాలని లేదంటే ఇబ్బంది పడతావని బెదిరించారు అని ఆవేదన వ్యక్తం చేశారు.. కానీ ఏదైనా తప్పు చేసి ఉంటే చెప్పాలని లేదా లెటర్ రూపంలో తనకు నోటీసు ఇచ్చి ఉద్యోగం నుండి తొలగించాలి కానీ ఇలా బెదిరించటం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున తను డ్యూటీలో ఉండగా రామాంజనేయులు మరియు మరొక ఇద్దరితో కలిసి సబ్ స్టేషన్ వద్దకు వచ్చి గేట్లు తన్ని ఈ సబ్ స్టేషన్ నుండి ఉద్యోగం వదులుకొని వెళ్లి పోవాలని లేదంటే నిన్ను చంపుతామని బెదిరిస్తున్నట్లు కాశీ రావు తెలిపారు. తను ప్రకాశం జిల్లా నుండి ఉద్యోగరీత్యా ఇక్కడికి వచ్చానని తాను పనిచేస్తున్న గాదేవారిపల్లి గ్రామానికి చెందిన కారంపూడి సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగి రామాంజనేయులు తన తమ్ముడిని షిఫ్ట్ ఆపరేటర్ గా ఉద్యోగంలో చేర్చాలని తాపత్రయపడుతూ తనపై బెదిరింపులు దిగుతూ చంపుతానని బెదిరిస్తున్నట్లు కాశీ రావు అన్నారు. తనకు రామాంజనేయులు నుండి ప్రాణహాని ఉందని తగిన రక్షణ కల్పించాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు కాశీ రావు తెలిపారు.. గతంలో ఇదే సబ్ స్టేషన్ లో కొంతమంది ఉద్యోగులు మద్యం తాగుతున్నట్లు చిత్రీకరించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆ వీడియోని సైతం విద్యుత్ ఉద్యోగుల విభేదాల మధ్య రామాంజనేయులు తన అనునూయులతో వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో వైరల్ చేసి పై అధికారులతో లాలూచీపడి వారిని సస్పెండ్ చేసినట్లు మండలంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఆ వీడియోలోని కొంతమంది ఉద్యోగులకు కనీసం మద్య అలవాటు లేకపోవడం గమనార్హం. కారంపూడి సబ్ స్టేషన్ లో సైతం విద్యుత్ శాఖలోని సమాచారాన్ని సైతం బయట వ్యక్తులకు ఇస్తూ బెదిరింపులకు పాల్పడి ఉన్నతాధికారులకు తన గుప్పెట్లో పెట్టుకోవడానికి రామాంజనేయులు ప్రయత్నిస్తున్నాడని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపించడం విశేషం....

# గిరి గేట్ల వద్ద కూలిపోయిన బ్రిడ్జి... నిలిచిపోయిన రాకపోకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోనే గిరిగేట్ల గ్రామ సమీపంలోని నూతన సచివాలయం వద్ద ఉండే బ్రిడ్జి శుక్రవారం రాత్రి 7 గంటల 40 నిమిషాల సమయంలో కూలిపోవడం జరిగింది. ఈ బ్రిడ్జిపై భారీ కంకర లారీలు వెళుతున్న వల్ల రాత్రి సమయంలో బ్రిడ్జి కూలిపోయినట్లు గిరిగేట్ల తెలిపారు. దీంతో చెన్నంపల్లి, రామలింగయ్య పల్లి, పగిడిరాయి, కొత్తూరు, ఉషనాపురం, కడమకుంట్ల తదితర గ్రామాలు కు చెందిన ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి. అందువల్ల తక్షణమే అధికారులు స్పందించి బ్రిడ్జి కు యుద్ధ ప్రాతిపదిక పైన పనులు చేపట్టి రాకపోకలు యధావిదంగా తిరిగే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఎవరైనా పత్తికొండ నుండి ఈ గ్రామాలకు వెళ్లాలంటే జొన్నగిరి ,ఎద్దులదొడ్డి గ్రామాల మీదుగా వెళ్లాల్సి ఉంది

## కాన్సర్ వ్యాది పట్ల జాగ్రత్త వహించాలి.. డాక్టర్ ప్రతిమ....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ )...ప్రస్తుతం వస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిలని వైద్యాధికారి ప్రతిమ అన్నారు. శుక్రవారం మండల కేంద్ర మైన తుగ్గలిలో క్యాన్సర్ వ్యాధి నివారణ పై వైద్య సిబ్బంది ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ మాట్లాడుతూ గతం లో క్యాన్సర్ అంటే చాలా భయంగా ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. దాని నివారణ మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలని ఆమె సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమం లో పిహెచ్ఎన్ సరస్వతి, సూపర్ వైజర్లు వెంకటరమణ, జయమ్మ, ఎంఎచ్ పి లు, ఆరోగ్య కార్యదర్శి లు,ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకువెళ్లేందుకు దారిలేక విద్యార్థుల ఇబ్బందులు



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : బోగోలుమండలం పాతబిట్రగుంటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిని కొందరు వ్యక్తులు ఫెన్సింగ్ వేసి మూసివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకుగురిఅవుతున్నారు. రాజకీయ కక్షలతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లే మార్గాన్ని మూసివేయడం సరియైన పద్ధతి కాదని అధికారులు వెంటనే చొరవ తీసుకుని ఆక్రమణదారులను విచారించి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు వారిని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు

## నేడు సిద్ధపటం మండలంలో విద్యుత్ నిలిపివేత

సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్) : శనివారం సిద్ధవటం మండలంలో ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సిద్ధవటం సబ్ స్టేషన్ కింద ఉన్న పల్లెలు పెద్దపల్లి సబ్టేషన్ కింద ఉన్న పల్లెలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఒంటిమిట్ట డి ఈ ఈ మురళీధర్ రెడ్డి తెలిపారు ఈ విషయం విద్యుత్ వినియోగదారులు అందరు గమనించాల్సిన ది గా ఆయన కోరారు.

# ఒక స్మగ్లర్ అరెస్ట్..

12 ఎర్రచందనం, దుంగలు, కారు స్వాధీనం :

ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావత

సిద్ధవటం మండలం విలేకరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): సిద్ధవటం రేంజ్, సిద్ధవటం బీట్ లోని, బద్రి కోన అటవీ ప్రాంతంలో 12 ఎర్రచందనం దుంగలు,కారును స్వాధీనం చేసుకొని, స్మగ్లర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నామని సిద్ధవటం అటవీ క్షేత్ర అధికారి కళావతి తెలియజేశారు స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ తమకు అందిన సమాచారం కడప డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు మేరకు తాము తమ సిబ్బందితో గురువారం రాత్రి సిద్ధవటం%వవ% బీట్ లోని బద్రి కోన అటవీ ప్రాంతంలో తనిఖీలు చేశామన్నారు కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేసేందుకు కారులో దుంగలను లోడ్ చేస్తుండగా తమ సిబ్బందిని చూసి పరార్ అయ్యారు అని అన్నారు వారిని వెంబడించి దాడులు చేసి స్మగ్లర్ వెంకటేష్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు అక్కడ లభ్యమైన12 ఎర్రచనం దుంగలను,కారును స్వాధీనం చేసుకున్నామని అన్నారు పట్టుబడిన స్మగ్లర్లు ను విచారించగా నా పేరు వెంకటేష్ మాది నెల్లూరు జిల్లా కలువాయి మండలం తిరుమల పాడు గ్రామం అని తెలిపాడని అన్నారు అంతేకాకుండా బెంగళూరుకు చెందిన, హయాజ్ నాకుకారుతోపాటు8 మంది కూలీలను అప్పజెప్పి ఎర్రచందనం దుంగలు తీసుకురావాలని వెంకటేష్ విచారణలో తెలిపారని తెలిపారు అంతేకాకుండా పరార్ అయిన 8 మంది కూలీల కోసం అటవీ సిబ్బంది విస్తృత గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు పట్టుబడిన ఎర్రచందనం దుంగల బరువు 274 కిలోలు ఉండగా వీటి విలువ రూ,76,120 చేస్తాయని అన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి వెంకటేష్ ను తిరుపతి కోర్టుకు హాజరు పరుస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ బి ఓ పెంచల రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి,ఏబి ఓ,హైమావతి, బేస్ క్యాంప్ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరాయకొండ చేపల మార్కెట్ ని సందర్శించిన మంత్రి



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య(శుభోదయం న్యూస్ ): సింగరాయకొండ చాపల మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని మంత్రిని కోరిన వ్యాపారులు ,పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు మరుగుదొడ్లు నిర్మిస్తామన్న. చేపల మార్కెట్ లో పార్కింగ్ కి స్థలం కేటాయించడంతోపాటు, మరుగుదొడ్లు నిర్మిస్తామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం నాడు మంత్రి ప్రకాశం జిల్లా సింగరాయకొండ చేపల మార్కెట్ ని సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్లో పార్కింగ్ కి స్థలం కేటాయించాలని వ్యాపారులు మంత్రిని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ పార్కింగ్ కి స్థలం కేటాయించడంతో పాటు సిబ్బందికి మరుగుదొడ్లు కూడా నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మార్కెట్లో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యల కు సత్వరపరిష్కారం

## మునిమడుగు రెవెన్యూ సదస్సు లో మంత్రి సవితమ్మ



శ్రీసత్యసాయిజిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్ )ప్రజల సమక్షంలోనే భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తెలిపారు.పెనుకొండ నియోజకవర్గం లోని పెనుకొండ మండలం మునిమడుగు గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను మంత్రి



ఆదేశించారు.అనంతరం మీడియా తో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవెన్యూ శాఖలో ఆన్లైన్ ట్యాంపరింగ్, రికార్డులు తారు మారుపై అధికారులు గ్రామస్థాయిలో ఫిర్యాదుల స్వీకరించి సత్వరం పరిష్కరిస్తారని గ్రామ స్థాయిలోనే భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని గత వై.సి.పి ప్రభుత్వ పాలనలో రెవెన్యూ పరంగా ప్రజలు అనేక ఇబ్బందులుఎదుర్కొన్నా రన్నారు,గ్రామస్థాయిలో జరిగే రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులు పాల్గొని, సమస్యలకుపరిష్కారం చూపుతారని తెలిపారు.గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ లో జరిగిన మోసాలపై రైతులకు వివరిస్తూ ఈ రెవెన్యూ సదస్సులో పట్టాదారు పుస్తకాల్లో తప్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని తెలియచేసారు. గత ప్రభుత్వం పట్టా పట్టాదారు పుస్తకాలపై ముద్రించిన జగన్ ఫోటోలను తొలగించి,భూసర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తూ రాజముద్ర తో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం అందిస్తుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనందరావు, తహసిల్దార్ శ్రీధర్ ,టిడిపినాయకులు మాజీ జడ్ పిటిసిలు చిన్నవెంకటరాముడు, నారాయణస్వామి, మాజీసర్పంచ్ అంజనేయులు,గోవిందు,నాగభూషన,మల్లికార్జున,లక్ష్మినారాయణరెడ్డి,మల్లి,రమేష్ ,గోపాల్ , విఆర్వోలు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



నల్లచెరువు,మండల రిపోర్టర్: బావాజీ (శుభోదయం న్యూస్): పేకాట ఆడుతున్న 6 మందిని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ.మక్బూల్ బాషా తెలిపారు.శుక్రవారం స్థానిక ఎస్.ఐ మక్బూల్ బాషా తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని నడిమిపల్లి గ్రామ శివారులలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించగా 6 మంది పేకాట రాయుళ్లు పట్టుబడినట్లు తెలిపారు.వారి వద్ద నుండి రెండు రూ.6180 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.అనంతరం విచారణ జరిపి వారిపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## కర్ణాటక మద్యాన్ని స్వాదినం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు



తనకల్లు, మండల రిపోర్టర్- రవీంద్ర (శుభోదయం న్యూస్) : అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ మరియు తనకల్లు ఎక్సజ్ స్టేషన్ వారు శుక్రవారం నిర్వహించిన సంయుక్త దాడులలో తనకల్లు మండలం లోని చిన్నపల్లి గ్రామంలో చెంచుగారి చింతలప్ప దగ్గర 96 (90 ఎం ఎల్ టెట్రాపాకెట్స్ ) కర్ణాటక మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని కేసు కట్టడం జరిగింది. ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ ::- మండలంలో కర్ణాటక మద్యం గాని నాటు సారా గాని అమ్మినట్లు మా దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబవని అదేవిధంగా తనకల్లు ప్రోహిబిషన్ ఎక్సజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా బెల్ట్ షాప్స్ నిర్వహించిన, అమ్మిన వారి మీద కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరిక జారీ చేయడం అయినది. ఈ దాడులలో తనకల్లు ఎక్సజ్ సీఐ మారుతి రావు, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ శ్రీమతి సునంద, ఎస్పై జీలనీ బాషా, హెడ్ కనీస్టేబుల్ రామచంద్ర, కాన్స్టేబుల్ మారుతి, అయ్యప్ప మొదలుగు వారు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి వైసిపి ముఖ్య కార్యకర్త చేరిక



తనకల్లు, మండల రిపోర్టర్- రవీంద్ర( శుభోదయం న్యూస్):మండల పరిధిలోని బాలసముద్రం పంచాయితీలో 12 వ వార్డు వైసిపి చెందిన కొప్పల చిన్న వెంకటరమణ ఉర్రఫ్(నడిపన్న) రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు కదిరి నియోజవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేస్తున్నటువంటి మంచి పనులకు ఆకర్షణలై తెలుగుదేశం పార్టీ కండువా శుక్రవారం వేసుకోవడం జరిగింది. ఐదు సంవత్సరాలు వైసీపీ చేసిన అరాచకాలు జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి దుర్మార్గమైన పనులు నచ్చక ఈరోజు స్వచ్ఛందంగా తెలుగుదేశం జెండా జండా పట్టుకొని కండవ కప్పుకోవడం జరిగింది.ఇకనుంచి నడిపిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిగా అందరూ కూడా గౌరవిస్తారు అని ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ, వేణుగోపాల్ నాయుడు, పీజీ కిష్టప్ప,పెద్ద గోవిందు, నాగరాజు, మహిళా నాయకురాలు జుబేదా తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో పదోన్నతులు



స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): రవాణా శాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నుండి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పదవులు పొందారు. వీరి పేర్లు వరుసగా బి. చల్లారావు, ఎస్.శ్రీనివాస్,పి. జె. సురేష్ కుమార్, డి. శ్రీకాంత్ బాబు, ఎన్. సబిత, ఎం. పూర్ణిమ, మహమ్మద్ ఆలీ, ఎన్.లక్ష్మీ శ్రీదేవి అసిస్టెంట్ మోటార్ వెహికల్ నుంచి మోటార్ వెహికల్ గా ప్రమోషన్ పొందినారు.

# హార్దిక శుభాకాంక్షలు...







రవాణా శాఖలో పనిచేయుచున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నుంచి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన బి. చల్లారావు, ఎం. పూర్ణిమ, ఎస్ .శ్రీనివాస్ గార్లకు శుభాకాంక్షలు...

ఇట్లు :
కోసూరు కోటేశ్వరరావు, స్టేట్ బ్యూరో భోదయం న్యూస్.

# సోదాల పేరుతో మహిళలను ఇబ్బంది పెట్టొద్దు



**న్యూఢిల్లీ,:** కేరళలో పోలీసుల తీరుపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. సోదాల పేరుతో పార్టీ మహిళా నేతలు ఉన్న గదుల్లోకి ప్రవేశించడం తప్పంటూ మండిపడ్డారు. మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు. వయనాడ్, పాలక్కాడ్‌లో మరికొన్ని రోజుల్లో ఉప ఎన్నికలు జరగునున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ మహిళా నేతలు పాలక్కాడ్‌లోని ఓ హొటల్‌లో ఉన్నారు. ఒక కాంగ్రెస్ కార్యకర్త బ్యాగ్‌తో లోపలికి ప్రవేశించారు. ఇదంతా సీసీటీవీలో రికార్డు కావడంతో అనుమానాలకు దారి తీసింది. ఎన్నికల వేళ నల్లధనాన్ని తీసుకువెళుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వ్యవహారంపై విచారణ జరపాలంటూ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఆదేశించింది. సోదాలు నిర్వహించేందుకు పోలీసులు హొటల్‌కి వెళ్లారు. దీనిపై తాజాగా స్పందించిన ప్రియాంక గాంధీ.. పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. "సోదాల పేరుతో అర్ధరాత్రి వేళ మహిళలు ఉన్న గదుల్లోకి వెళ్లడం చాలా పెద్ద తప్పు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది" అని ఆరోపించారు. దీనిపై కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది.

# చక్రాలు, బ్రేకుల్లేని బండికి డ్రైవర్ కోసం పోటీ



ధులె: మహారాష్ట్రలోని విపక్ష కూటమి 'మహా వికాస్ అఘాడి' పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఎంవీఏను చక్రాలు, బ్రేకుల్లేని బండిగా పోల్చారు. తప్పుడు పాలన, ప్రజలను దోపిడీ చేయడమే ఆ కూటమి ప్రధాన ఉద్దేశమని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా ధులేలో శుక్రవారంనాడిక్కడ ప్రధాని మాట్లాడుతూ, చక్రాలు, బ్రేకుల్లేని బండికి డ్రైవర్ సీటు కోసం పోటీ పడుతున్నారంటూ పరోక్షంగా సీఎం కుర్చీ కోసం విపక్ష కూటమిలో నేతలు మల్లగుల్లాలు పడుతున్నారని విమర్శించారు. "వారి (విపక్షాలు) లక్ష్యం ఒకటే. ప్రజలను లూటీ చేయడం. దేశంలోని గిరిజన తెగల మధ్య చీలికలు తేవడమే కాంగ్రెస్ ఎజెండా. మతపరమైన సంస్థలతో కలిసి కాంగ్రెస్ సాగిస్తున్న కుట్ర దేశ విభజనకు దారితీస్తుంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటరిరిలను ఒకరిపై మరొకరిని కాంగ్రెస్ రెచ్చగొడుతోంది. ఇండియాలో ఇంతకంటే పెద్ద కుట్ర ఉండదు. ప్రజలంతా ఐకమత్యంతో బలంగా ఉండాలి. ఐకమత్యమే మహాబలం. ఇది అందర్నీ ఏకతాటిపై ఉంచుతుంది" అని మోదీ పిలుపునిచ్చారు.

## అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

మహారాష్ట్రలో మహాయుతి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రధాని ప్రశంసించారు. తిరిగి ఇదే ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి పనులు ముందుకు దుసుకువెళ్తాయని చెప్పారు. మహాయుతి కూటమిలోని ప్రతి అభ్యర్థికి ప్రజల ఆశీస్సులు కావాలని, గత 2.5 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకు తాను భరోసాగా నిలుస్తానని అన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధిని సరికొత్త పుంతలు తొక్కిస్తామని వాగ్దానం చేశారు.మహిళా సాధికారతతోనే 'వికసిత్ భారత్' సాధ్యమని మరోసారి ప్రధాని స్పష్టం చేశారు. మహిళా ప్రగతితోనే సమాజం పురోగమనిస్తుందని, మహిళా సాధికారతకు ఉన్న అవరోధాలన్నీ తాను తొలగించానని, కేంద్ర విజన్‌ను మహాయుతి ప్రభుత్వం పరిపుష్టం చేస్తుందని చెప్పారు. లడ్కీ బహన్ యోజనను ఆపేందుకు విపక్షాలు కోర్టులు కూడా వెళ్లారని, వాళ్లకు అధికారం ఇస్తే ఆ స్కీమ్‌ను ఆపేస్తారని అన్నారు. ఎంవీఏ పట్ల ప్రతి మహిళ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు సాధికారత ఇవ్వడం వారికి ఇష్టముండదని, మహిళలపై ఆనేతలు ఎలాంటి పరుషపదజాలం వాడుతున్నారో ప్రజలు చూస్తూనే ఉన్నారని పరోక్షంగా ఇటీవల శివసేన యూబీటీ ఎంపీ ఒకరు చేసిన వ్యాఖ్యలపై విమర్శించారు. కాగా, నాసిక్‌లోనూ ప్రధాని శుక్రవారనాడు ప్రసంగించనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 20న జరుగనుండగా, 23న ఫలితాలు వెలువడతాయి.

# ప్రభుత్వం మారాక.. ఇలా ఇబ్బందులు పెడుతున్నారు



**అమరావతి,:** ధర్మవరం పట్టణంలోని చిక్కవడియార్ చెరువును ఆక్రమించారని అధికారులు పంపిన నోటీసులపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి స్పందించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నాటి నుంచి అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా అధికారులు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. తన కుటుంబ సభ్యుల భూములకు సంబంధించి అన్ని అంశాల్లోనూ క్లియర్ గా ఉన్నాయని, నీటి పారుదల శాఖ పంపిన నోటీసుల వెనక రాజకీయ కోణం ఉందని ఆరోపించారు. ఈ భూముల అంశంపై హైకోర్టులో కేసు విచారణ జరుగుతోందని, ఓవైపు కోర్టులో విచారణ జరుగుతుంటే అధికారులు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. దీనిపై కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ కింద న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు కేతిరెడ్డి హెచ్చరించారు. చెరువుకు సమీపంలో కొంత భూమి కొని దానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించారని అధికారులు ఆరోపించారు. ఈ భూములు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోదరుడి భార్య గాలి వసుమతి పేరుతో ఉన్నాయని, ఆక్రమించిన భూమిని ఏడు రోజుల్లోగా ఖాళీ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేశారు.

# బిడ్డా.. కేటీఆర్ నీ పొగరు దించుతా..
# మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి..



**హైదరాబాద్, :** కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు తొడుదొంగలని అన్నారు. అంతే కాకుండా.. పగలు కొట్టుకుంటూ రాత్రిపూట ఇద్దరి మధ్య దోస్తానా నడుస్తోందన్నారు. అంతే కాకుండా.. ఈ ఫార్ములా రేస్, రేవ్ పార్టీ, డ్రగ్స్, కాళేశ్వరం, ఫోన్ టాపింగ్ వంటి కేసుల్లో కేటీఆర్ ఉన్న కూడా.. అరెస్ట్ లు చేయడంలేదని మండి పడ్డారు. ఒకప్పుడు.. జన్వాడ ఫామ్ హౌస్ నుంచి.. డ్రోన్ ఎగిరేశారని.. రేవంత్ కూతురి పెళ్లి ఉండగ కూడా.. అరెస్ట్ చేశారని .. అట్లాంటిది ఇయ్యాళ కేటీఆర్ ఇన్నికేసుల్లో అడ్డంగా బుక్కైన కూడా అరెస్ట్ చేయడంలేదంటూ అర్థం ఏంటని మండిపడ్డారు.కేటీఆర్.. సీఎం రేవంత్ తో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాడని, పగలు ఇద్దరూ ఫైట్ చేసుకుంటున్నట్లు నటిస్తరు.. రాత్రి ఒక్కటైపోతున్నరని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సీఎం అయితే .. కేటీఆర్ యాక్టింగ్ సీఎం అంటూ సెటైర్లు వేశారు. అందుకే జన్వాథ బామ్మర్థి ఫాంహౌజ్ కేసులో అడ్డంగా దొరికిన విజయ్ మద్దూరిని, రాజ్ పాకాలపై నామ్ కే వాస్తే కేసులు పెట్టి వదిలేశారన్నారు. ఈ రేవ్ పార్టీలో కేసీఆర్ కొడుకు ఉన్నడని సోషల్ మీడియా అంతా కోడై కూసినా పట్టించుకోలేదంటూ బండి సంజయ్ ఫైర్ అవుతున్నారు. అంతే కాకుండా.. కేసీఆర్ ..తన కొడుకు బామ్మర్దికేసులో ఏకంగా డీజీపీకి ఫోన్ చేశాడంటే.. దీన్ని బట్టి వారి మధ్య ఉన్న దోస్తానా అర్థం చేసుకొవచ్చని బండిసంజయ్ సెటైర్ లు వేశారు.కేటీఆర్ కు దమ్ముంటే మూసీ పరివాహక ప్రాంతంలో పాదయాత్ర చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. కేటీఆర్, రేవంత్ తోడుదొంగలని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు.

# ట్రంప్‌కే అమెరికా పట్టం




అంచనాలను మించిన విజయం ఇది. హొరాహొరీ పోరన్న సర్వేల జోస్యాన్ని తలకిందులు చేసిన ఫలితం ఇది. నవంబర్ 5 జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇటు పాపులర్ ఓటులోనూ, అటు ఎలక్టోరల్ ఓటులోనూ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ తిరుగులేని ఆధిక్యం సంపాదించారు. ప్రత్యర్థి, డెమోక్రాటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌కు అందనంత దూరంలో నిలిచి, అమెరికా 47వ అధ్యక్షుడిగా పీఠం ఖరారు చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి కావడానికి మరింత సమయం పట్టనున్నప్పటికీ, ఇప్పటికే ఎలక్టోరల్ కాలేజ్‌లో కావాల్సిన 270 సీట్ల మెజారిటీని ఆయన దాటేశారు. పన్ను తగ్గింపు సహా ప్రజాకర్షక వాగ్దానాలు, కట్టుదిట్టమైన వాణిజ్య షరతుల విధానం, వలసదారులకు అడ్డుకట్ట లాంటి వాటితో అమెరికాను మళ్ళీ అగ్రస్థానానికి తీసుకువెళతానన్న ట్రంప్ మాటలను అమెరికన్లు విశ్వసించారు. అందుకే, గడచిన రెండు అధ్యక్ష ఎన్నికల్లోనూ ఫలితాన్ని హైజాక్ చేశారంటూ గెలిచిన పార్టీపై ఓడిన పార్టీ చేస్తూ వచ్చిన ఆరోపణలకు ఈసారి తావివ్వకుండా అఖండ విజయం అందించారు. ఇక, తమిళనాడుతో బంధమున్న కమల గెలవకున్నా, తెలుగు మూలాలున్న మనమ్మాయి ఉష భర్త జె.డి. వాన్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికవడం భారతీయులకు ఊరట నిచ్చింది. రెండుసార్లు అభిశంసనకు గురై, అనేక క్రిమినల్ కేసులను ఎదుర్కొంటూ, ఒక దశలో అధ్యక్ష పదవికి పోటీ చేయడానికీ అనర్హులవుతారనే ప్రచారం నుంచి పైకి లేచి, 900 పైగా ర్యాలీలతో తమ పార్టీకి తిరుగులేని విజయం కట్టబెట్టడం ట్రంప్ సృష్టించిన చరిత్ర. అలాగే, ఎప్పుడూ డెమోక్రాటిక్ పార్టీకే మద్దతుగా నిలిచే మైనారిటీ ఓటర్లను పెద్ద సంఖ్యలో ఆకర్షించి, అమెరికా దేశీయ రాజకీయాల్లో కొత్త రాజకీయ పునరేకీకరణకు ఆయన శ్రీకారం చుట్టారు. ఎప్పుడూ డెమోక్రాట్లకు మద్దతుగా నిలుస్తూ వచ్చిన భారతీయ అమెరికన్లు సైతం ఈసారి ఎక్కువగా రిపబ్లికన్ల వైపే మొగ్గడం విశేషం. పీడిస్తున్న ద్రవ్యోల్బణం, పెరుగుతున్న నిరుద్యోగం నుంచి ట్రంప్ బయట పడేస్తారనే ప్రజా భావన కలిసొచ్చింది. ఎన్నికల ప్రచారంలో జరిగిన హత్యాయత్నాల సానుభూతి సరే సరి. ఇలాంటివన్నీ ట్రంప్‌కు అనుకూలించి, కమల అధ్యక్ష పదవి ఆశలను తలకిందులు చేశాయి. ఉదారవాదులు ఎంత వ్యతిరేకించినా విజయం ట్రంప్‌నే వరించింది. మహిళల అబార్షన్ హక్కుకు అనుకూలంగా కమల నిలబడడంతో స్త్రీలు ఆమెకు బ్రహ్మరథం పడతారని భావించారు. అది కొంతమేర జరిగింది కానీ, అధ్యక్ష పదవి అందుకోవడానికి అదొక్కటే సరిపోలేదు. శ్వేత మహిళల్లో గతంతో పోలిస్తే కమలకు కొంత మద్దతు పెరిగింది. అయితే, ఆఖరికి ఆ వర్గంలోనూ ట్రంప్‌కే అధికశాతం ఓట్లు పడ్డాయి. మొత్తం మీద పురుషుల్లో అధికంగా ట్రంప్‌కూ, మహిళల్లో ఎక్కువగా కమలకూ ఓటు చేశారని తొలి లెక్క. మహిళా నేత ఏలుబడికి అమెరికా సమాజం ఇప్పటికీ సిద్ధంగా లేదనీ, గతంలో హిల్లరీ క్లింటన్‌కైనా, ఇప్పుడు కమలకైనా ఎన్నికల ఫలితాల్లో ఈ లింగ దుర్విచక్షణ తప్పలేదనీ వినిపిస్తున్నది అందుకే. ఇక, గతంలో పెద్దగా ఓటింగ్‌లో పాల్గొనరని పేరున్న యువ, పురుష ఓటర్ల వర్గం ఈసారి పెద్దయెత్తున వచ్చి ఓటేయడం,ముఖ్యంగా శ్వేత జాతీయుల్లో అత్యధికులు ట్రంప్‌కే పట్టం కట్టడం గమనార్హం. ఒక్క నల్ల జాతీ యుల్లో మాత్రమే 78 శాతం మంది పురుషులు, 92 శాతం మంది స్త్రీలు కమలకు ఓటేశారు. అమె రికన్ సమాజంలోని కనిపించని నిట్టనిలువు చీలిక, వర్ణవిచక్షణకు ఇది ప్రతిబింబమని ఓ వాదన. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికవడం, సెనేట్‌లో రిపబ్లికన్ పార్టీ పూర్తి నియంత్రణ సాధించడం అమెరికా రాజకీయాల్లో అతి పెద్ద మలుపు. 2016లో తెలియకున్నా ఇప్పుడు మళ్ళీ పట్టం కడుతున్నప్పుడు ఆయన వ్యవహారశైలి సహా అన్నీ తెలిసే అమెరికన్లు ఆ నిర్ణయం తీసు కున్నారు. ఇప్పుడిక సెనేట్‌పై పట్టుతో రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజాస్వామ్యయుతంగా ప్రపంచానికి కట్టుబడిన అగ్రరాజ్య విధానం నుంచి పూర్తి భిన్నంగా అమెరికాను ట్రంప్ కొత్త మార్గం పట్టిస్తారని ఒక విశ్లేషణ. అమెరికా జాతీయ ప్రయోజనాల దృక్కోణం నుంచే ప్రపంచాన్ని చూడడం ట్రంప్ పద్ధతి. వాణిజ్య ప్రయోజనాలే గీటురాయిగా ఆయన ముందుకు సాగవచ్చు. అలాగే, ఉక్రెయిన్‌కు సైనిక సాయం ఆపి, ఆక్రమణ జరిపిన రష్యాతో శాంతి చర్చలు జరపాలన్న ట్రంప్ వైఖరి పర్యవసానం యూరప్ అంతటా ఉంటుందని అక్కడి దేశాలు బెంగపడుతున్నాయి. భారత్‌కు సంబంధించినంత వరకు ట్రంప్ ఎన్నిక శుభవార్తే. నిజానికి, ప్రస్తుత డెమోక్రాట్ల హయాంలోనూ అమెరికా - భారత సంబంధాలు బాగున్నాయి. అయితే, భారత ప్రధాని మోదీతో ట్రంప్ చిరకాల మైత్రి వల్ల రానున్న రిపబ్లికన్ ప్రభుత్వ ఏలుబడి మనకు మరింత సానుకూలంగా ఉంటుందని ఆశ, అంచనా. ఇతర దేశాల సంగతికొస్తే... ట్రంప్ ఎన్నిక ఇరాన్, బంగ్లాదేశ్ లాంటి వాటికి కష్టాలు తెస్తే, ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ లాంటి వారికి ఆనందదాయకం. కమల గద్దెనెక్కితే బాగుండనుకున్న చైనా, ఉక్రెయిన్‌ల ఆశ నెరవేర లేదు. అమెరికాలోని దాదాపు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపుతానంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ట్రంప్ రానున్న జనవరిలో అధికారం చేపడుతూనే ఆ ఆపరేషన్‌ను ప్రారంభించనున్నట్టు ఆయన అధికార ప్రతినిధులు బుధవారమే తేల్చేశారు. అంటే, ఆది నుంచి ట్రంప్ దూకుడు చూపనున్నారన్న మాట. అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ అధికార క్రమాన్నే మార్చేయాలని చూస్తున్న ఆయన ధోరణి అమెరికానూ, మిగతా ప్రపంచాన్నీ ఎటు తీసుకువెళుతుందో వేచి చూడాలి. సమస్యల్ని పరిష్కరి స్తానంటూ ఎన్నికల నినాదం చేసిన ట్రంప్ కొత్తవి సృష్టిస్తే మాత్రం కష్టమే!

# అది వారి హక్కే...



ఉత్తరప్రదేశ్లోని మదర్సాలలో చదువుకునే 17లక్షలమంది విద్యార్థులకు భారీ ఊరట లభించింది. ఆ రాష్ట్రంలో ఏర్పాటైన 16 వేలకుపైగా మదర్సాలు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు మంగళవారం తేల్చిచెప్పింది. ఈ పాఠశాలలు లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. చట్టం రూప కల్పనలో లోపాలున్నాయని నిరూపించినప్పుడు, ప్రాథమిక హక్కులకు, రాజ్యాంగ నిబంధనలకు భంగం కలిగినట్టు నిర్ధారించినప్పుడు మాత్రమే ఆ చట్టాన్ని రద్దు చేయగలరని తెలిపింది. యూపీ ప్రభుత్వం 2004లో ముస్లిం మైనారిటీ విద్యాసంస్థలను నియంత్రిస్తూ మదర్సా విద్యామండలి చట్టాన్ని తీసుకొచ్చింది. రాజ్యాంగంలోని 25వ ప్రవేశికకు అనుగుణంగానే ఈచట్టం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. భాష, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాల ప్రజలు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకుని, నిర్వహించుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందన్న విషయాన్ని సైతం న్యాయస్థానం గుర్తుచేసింది. అయితే, మదర్సా విద్యాసంస్థలు జారీచేసే 'ఫాజిల్ (డిగ్రీతో సమానం)', 'కామిల్ (పీజీతో సమానం)' స్థాయి పట్టాలపై ధర్మాసనం అభ్యంతరం తెలిపింది. యూజీసీ నిబంధనలకు ఇది విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఉత్తరప్రదేశ్ తరపున వాదనలు వినిపించిన అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ 'మదర్సాల్లో బోధనా కోర్సుల్లో గణితం, సైన్స్, సామాజికశాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రమేయం వుండదని, సెక్యులర్ సబ్జెక్టులను చదవడమనేది పూర్తిగా మన ఇష్టం' అని లాజిక్కు తీసుకువచ్చారు. ఆ లాజిక్కు తిప్పికొడుతూ సర్వోన్నత న్యాయస్థానం 'మదర్సాలా బోర్డు చట్టాన్ని కొట్టివేయడంలో పరిష్కారం లేదు. మదర్సాల్లో చదువుకునే విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర విద్యాసంస్థల్లో అందచేసే నాణ్యత కలిగిన విద్యను పొందేలా చూసేందుకు తగిన ఆదేశాలు జారీచేయాలి' అని వ్యాఖ్యానించింది. మదర్సాల్లో చదివే వారితో సహా మొత్తంగా విద్యార్థులందరి పట్ల 'చట్టబద్ధమైన ప్రభుత్వ ప్రయోజనం' రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లయితే, జీవితంలో వారు మంచి స్థానాల్లో నెలకొనేలా నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని కూడా స్పష్టం చేసింది సర్వోన్నత న్యాయస్థానం. ముస్లింలు విద్యాసంస్థలు నిర్వహిస్తే దాన్ని అనుమాన దృష్టితో చూడటం అలవాటైన రోజుల్లో సుప్రీంకోర్టు తాజా తీర్పు మతోన్మాదులకు ఒక చెంపపెట్టు. మదర్సాలలో విద్యాభ్యాసం చేసే వారు ఒక ఉత్తరప్రదేశ్లోనే కాదు దేశమంతటా ఉన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మదర్సాలు ప్రముఖమైన పాత్ర పోషించిన వాస్తవాన్ని విస్మరించకూడదు. వీటిలో చదువుకున్న అనేక మంది నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారు. స్వాతంత్ర్యం తర్వాత మదర్సాలు చట్టబద్ధంగానే ఏర్పాటయ్యాయి. వీటి నిర్వహణ రహస్య వ్యవహారం ఏమీకాదు. తొలినుంచి వీటిని వ్యతిరేకించే బీజేపీ తాను అధికారంలోకి వచ్చింది మొదలు తమ విద్వేష రాజకీయాల్లో వీటిని భాగం చేశాయి. మదర్సాలలో కేవలం ఇస్లాం మత బోధనలే కొనసాగడం లేదు. దానితో పాటు హిందీ, ఇంగ్లీషు లాంటి భాషలు, కంప్యూటర్ విద్య లాంటివీ ఉంటాయి. అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత ఈ విద్యాలయాల్లోని ఉపాధ్యాయులను, విద్యార్థులను మామూలు విద్యాలయాల్లో చేర్పించాలను కున్నారు. దానికి అనేక శక్తులు ఎన్నో అవాంతరాలు కలిగించాయి. ఆ విద్యార్థుల జీవితాలను ప్రశ్నార్థకం చేశాయి. ఒక మతంవారు ప్రత్యేకంగా విద్యాలయాలు నడపకూడదని వాదించడం ప్రారంభిస్తే అది క్రమంగా ఇతర మతాలు నడిపే విద్యాలయాలకు కూడా వర్తింపచేసే ప్రమాదముంది. హిందూ సంస్థలు కూడా పాఠశాలలను నడుపుతున్నాయి. ఆరెస్సెస్ సరస్వతీ శిశు విద్యామందిరాల లాంటివి నడుపుతూనే ఉన్నాయి. అందులో చేయించే ప్రార్థనలూ సైతం భిన్నంగానే ఉంటాయి. కాని దీన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోరు. అదే మదర్సాల దగ్గర కొచ్చేసరికి బోలెడు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుంటారు. మదర్సా విద్యను మరింత మెరుగు పరచవలసిన అవసరం ఉండొచ్చు. ఆపని చేయడానికి రాష్ట్రాల ప్రభుత్వాలు ఆ మతానికి చెందిన ప్రతినిధులతో చర్చించి సముచిత నిర్ణయం తీసుకోవచ్చు. ఒక మతంవారు, ముఖ్యంగా విద్యాలయాలను నెలకొల్పితే వక్ర దృష్టితో చూడవలసిన అగత్యమేమి లేదు. ఎవరికి నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను జాతి, మతాలతో నిమిత్తం లేకుండా రాజ్యాంగం అందరికీ కల్పించింది. అదే సమయంలో మతం మారే హక్కునే కాదు ఏమతాన్ని అనుసరించకుండా ఉండే హక్కును సైతం ఇచ్చింది. అలాంటప్పుడు ఒక మతాన్నే వెలేసినట్టు చూడటమే నిజానికి రాజ్యాంగ విరుద్ధం.

# ప్రభుత్వ బడులకు 'సమీకృత' గ్రహణం!



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న 28 సమీకృత గురుకులాల ఏర్పాటు పథకాన్ని ప్రభుత్వం అందరికీ సమాన విద్య బాధ్యతల నుంచి వైదొలగడం గానే చూడాలి. ఇంచుమించు గత పదేళ్లుగా కేసీఆర్ అనుసరించిన సామాజిక గురుకులాలకు ఈ పథకం ఇంచుమించు నకలు మాత్రమే. గత పదేళ్ళుగా గురుకులాల పేరుతో కేసీఆర్ చేసిన విద్యా రంగ విధ్వంసానికి ఇది కొనసాగింపు మాత్రమే! కేసీఆర్ కేజీ టూ పీజీ విద్యను పక్కనపెట్టి కుల ప్రాతిపదికన గురుకులాల ఏర్పాటు చేయడం మూలంగా ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. వందలమందితో కళకళలాడిన ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక వెలవెలబోయాయి. ఒకపక్క గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని నియమించి సరైన విద్యా సామర్థ్యాలు అందించడంలో విఫలం కాగా, మరోపక్క ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సంఖ్యలో విద్యార్థులు లేక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో కాలక్షేపం చేసే పరిస్థితి కలిగింది. అప్పుడు ఈ పరిస్థితిని విమర్శించిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాక పేదల బడులలో సౌకర్యాలు కల్పించి, విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవాల్సిందిపోయి, ఈ సమీకృత గురుకులాల ఆలోచన చేయడంలో అంతర్యం ఏమిటో మరి! స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ పేరుతో ఏవో వేళ్ళ మీద లెక్కపెట్టే పాఠశాలల్ని ప్రారంభించి అంతర్జాతీయ ప్రమాణాల పేరుతో, 'గుర్రం మూతి ముందు గడ్డి కట్టి అది గుర్రానికి అందకుండా దాని చేత దౌడు చేయించి రౌతు గమ్యం చేరిన విధంగా' ఆధునిక ప్రభుత్వాలు ప్రజలతో ఆటాడుకుంటున్నాయి. రాశి రీత్యా పెద్ద సంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల దివాలాకే ఇలాంటి ప్రయత్నాలు తోడ్పడతాయి తప్ప మరెలాంటి కొత్త ఫలితాలూ ఇవ్వవని గత పదేళ్ళ గురుకులాల అనుభవం తేల్చి చెప్పింది. ఎన్నో ఏళ్ళుగా ప్రజలు, విద్యాభిమానులు పోరాడితే అప్పటి యూపీఏ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 'విద్యా హక్కు చట్టం2009' తెచ్చింది. దానికి తూట్లు పొడిచేందుకే పాలక పక్షాలు ఇలాంటివి చేస్తున్నాయి. స్వల్ప సంఖ్యలో ఏర్పాటు చేస్తున్న స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్సీల మూలంగా గ్రామీణ పేదలు, మురికి వాడల ప్రజలు, సామాజికంగా వెనుకబడిన వర్గాల వారికి ఎందరికి న్యాయం జరుగుతుందీ అనేది ప్రశ్నార్థకమే!? మెరిట్ ప్రాతిపదికన ఏ కొద్దిమందికో అంతర్జాతీయ ప్రమాణాల భ్రమలో విద్యను అందిస్తామని చెప్పి మెజారిటీ వర్గాలకు అన్యాయం చేయడమే చివరకు జరుగుతుంది. ఇదే పాలక వర్గాల విద్యా వ్యూహం. ఏవో కొన్ని సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తే- మరి రాష్ట్రంలో ఉన్న 41,337 పాఠశాలలు, 2900 జూనియర్ కళాశాలలు, 1000 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల పరిస్థితి ఏమిటి? లక్షలాది సంఖ్యలో ఉన్న ప్రభుత్వ విద్యార్థులను గాలికొదిలి తెలివైన వారిని కొందరిని ఎంపిక చేసి మరింత మెరుగైనవారిగా మారుద్దామన్నదేనా మీ ఆలోచన? రాశి రీత్యా పెద్దసంఖ్యలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్య పెంచకుండా చేసే నూతన గురుకులాల ప్రతిపాదన ప్రచారం కోసం చేసే ఆర్భాటం తప్ప దానివల్ల సమాజానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు గాక ఉండదు! ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచకుండా వాటికవే అంతరించిపోయే పరిస్థితిని పాలకులు ఎందుకు తెస్తున్నారు? ఇప్పటికే మనం విద్యా ప్రమాణాలలో 21 రాష్ట్రాల తర్వాత స్థానంలో ఉన్నాం! ఈ పరిస్థితిలో మనం ఇస్తున్న భవిష్యత్తు విద్యా సంకేతాలు ఏమిటి? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను మారుస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఆ మేరకు నిబద్ధత కలిగిన ఆకునూరి మురళి లాంటి మాజీ ఐఏఎస్ అధికారిని చైర్మన్‌గా, తెలంగాణా రాష్ట్రంలో విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న మేధావులను కమిటీ సభ్యులుగా విద్యా సలహా మండలిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతవరకు బాగానే ఉంది. మరి ఆ కమిటీ సిఫార్స్ లేకుండా ఫక్తు కేసీఆర్ మోడల్‌నే మరలా అనుసరిస్తూ సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు ఎందుకు చేస్తున్నారు? ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను బలోపేతం చేయడానికి టీచర్ పోస్టులను భర్తీ చేశామని చెబుతున్న ప్రభుత్వం మరి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచగలుగుతుంది? ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఏ గ్రామంలో చూసినా ఎకరం నుండి పది ఎకరాల వరకు భూమి ఉంది. వసతులున్న ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ మినీ గురుకులాలుగా మార్చగలిగితే ఎంతో బాగుంటుంది. ఎలాగూ మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం ఇస్తున్నారు. అలాగే సాయంత్రం పూట భోజనం అదనంగా ప్రకటించి వార్డెన్ కమ్ ట్యూటర్‌ను నియమిస్తే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ బాగుపడుతుంది. పైగా పిల్లలు తల్లిదండ్రులుకు అందుబాటులో ఉంటారు. అంతేగాక ఇప్పటివరకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన గురుకులాలను ఒకే ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ గొడుగు క్రిందకు తేగలిగితే ఇంకా బాగుంటుంది. ప్రభుత్వ విద్యను గాడిలో పెట్టడం సాధ్యమే! ప్రజలందరికీ నాణ్యమైన ప్రభుత్వ ఉచిత విద్య అందని కల కానే కాదు! ఆ దిశగా పాలకులు ఆలోచిస్తారా అన్నదే అసలైన ప్రశ్న.